## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
3
సంచిక
14-15
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

05-12 మార్చి 2018, 17-24 రజబ్ 1439 హి.ఖ, 05-12 షహాదత్ 1397, హి.శ,

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا
اسْتَعِيْنُوْا بِالصَّبْرِ وَالصَّلٰوةِ ؕ
اِنَّ اللّٰهَ مَعَ الصّٰبِرِيْنَ

“ ఓ విశ్వాసులారా! శాంతముగాను, ప్రార్థనా పూర్వకముగాను (అల్లాహ్) సహాయమును అర్థించుము. నిశ్చయముగా అల్లాహ్ శాంత చిత్తులకు తోడ్పడును.”

**(బఖ్రహ్ :154)**

**అందుకోసమే ప్రతి నమాజ్‌లో ఈ దుఆను పఠించమని అల్లాహ్ తాలా మనకు నేర్పించడం జరిగింది. (ఈ దుఆ లేకుండా నమాజ్ పూర్తి కాదని కూడ నిశ్చయించడం జరిగింది. غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ ఇదియే ఆ దుఆ. అనగా మేము مُنْعَمْ عَلَيْهِ గా మారిన తరువాత మరల مَغْضُوْبِ عَلَيْهِمْ గా మారకుండా చూడము. కావున దేవుడు అధ్వితీయుడనే విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. భయపడుతుండాలి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

126వ నిదర్శనము: లుదియానలో బైఅత్ చేయువారిలో మీరు అబ్బాస్ అలి అనే వారు కూడ ఉన్నారు. కొన్ని సంవత్సరాల వరకు వారు స్వచ్ఛతలో ఎంతగా అభివృద్ధి చెందినారనగా వారి స్వచ్ఛత వలన ఒక సారి వారిని గూర్చి ఈ విధముగా اَصْلُهَا ثَابِتٌ وَّ فَرْعُهَا فِي السَّمَآءِ దైవవాణి అందినది. ఈ దైవవాణి యొక్క అర్థమేమనగా ఆ కాలంలో వారు సిద్ధాంత పరంగా చాలా పటిష్టత గలవారు. వారు కూడ ఆ కాలంలో ఇలాంటి సూచనలనే బహిర్గం చేశారు. వారికి నన్ను గుర్తు చేసుకోవడం తప్ప మరొక ధ్యాస ఉండేది కాదు. నా ప్రతి ఉత్తరమును శుభప్రదముగా భావించి మిక్కిలి శుభతరణం కోసం ఆ ఉత్తరమును తమ హస్తాలతో వ్రాస్తూ ప్రజలకు నీతిబోధనలు చేసేవారు. ఒక ఎండిన రొట్టే ముక్క వారికి దొరికినా కూడ దానిని శుభంగా భావించి ఆరగించేవారు. లుదియానా నుండి ఖాదియాన్‌కు అందరి కన్న ముందు వారే వచ్చారు. కాని అబ్బాస్ అలి తడబడునని , నామ రూపాలు లేకుండా పోవునని ఒకసారి దివ్యస్వప్నం ద్వారా అల్లాహ్ తాలా నాకు చూపించడం జరిగింది. నా ఈ లేఖను కూడ వారు నా ఉపదేశాలలో పదిలపర్చడం జరిగింది. కొంత కాలం తరువాత వారు నన్ను కలుసుకున్న తరువాత “మీరు చూసిన దివ్యస్వప్నం పట్ల నాకు ఆశ్చర్యం కల్గుతుంది. ఎందుకనగా నేను మీ కోసం నా ప్రాణాలను అర్పించుటకు కూడ సిద్దముగా ఉన్నాను” అని తెల్పిరి. అందుకు నేను సమాధానముగా నీ గూర్చి ఏ విధముగా విధి వ్రాయబడిందో అదే విధముగా పూర్తి అగును అని తెల్పితిని. కొంత కాలం తరువాత నేను మసీహ్ మౌవూద్‌గా ప్రకటణ చేయగా ఆ ప్రకటణ వారికి రుచించలేదు. ముందుగా మనస్సులోనే అనుమానంతో సతమతమైపోయేవారు. ఆ తరువాత లుధియానాలో మౌల్వీ అబూ సయీద్ ముహమ్మద్ హుస్సేన్ గారితో జరిగిన చర్చాగోష్టిలో వారికి వ్యతిరేక మౌల్వీల సహచర్యం లభించడం వలన వారి గూర్చి తెల్పబడిన భవిష్యవాణి పూర్తి అయినది. వారు పూర్తిగా దారి తప్పిరి. ఎంతగా దారి తప్పిరనగా వారి హృదయంలో ఉన్న నమ్మకం, వారి ముఖములో ఉన్న తేజస్సు రెండు కనుమరుగు కావడం ప్రారంభించాయి. అంతేగాకా మార్గభ్రష్టత్వపు అంధాకారపు ఆనవాళ్ళు కూడ కనిపించడం జరిగింది. చివరికి మార్గ భ్రష్టుడైన తరువాత ఒకసారి లుధియానాలోనే పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ గారి గృహము వద్ద తారసపడిరి. అప్పుడు మన ఇరువురి పోరాటం ఈ విధముగా ఉండవలెను. మనం ఇరువురం ఒక గదిలో పది రోజుల వరకు బంధించబడి ఉండాలి. ఆ తరువాత మనలో మనలో ఎవరైతే అసత్యులో వారు మరణించవలెనని అతను తన అభిప్రాయంను వెల్లడించెను. అందుకు నేను మీరు సాహెబ్ ఇలాంటి అసమంజస మార్గల ద్వారా ఎందుకు పరీక్షించుకోవాలి. ఏ అవతారుడు కూడ అల్లాహ్‌ను పరీక్షించలేదు. కాని నన్ను, నిన్ను అల్లాహ్ తాలా చూస్తున్నాడు. అతడు సర్వశక్తి మంతుడు. అతడు సత్యుని కళ్ళ ముందు అసత్యున్ని నాశనం చేయగలడు. దేవుని నిదర్శనాలు వర్షం వలే కురుస్తున్నాయి. ఒకవేళ మీరు సత్యమును కోరుకునే వారైనచో నాతో పాటు ఖాదియాన్‌కు రండి. అందుకు అతడు నా భార్య అనారోగ్యముగా ఉన్నది. కావున నేను రాలేనని సమాధానం ఇచ్చెను. బహుశ అనారోగ్యము లేక మరొక గ్రామము వెళ్ళినది అని సమాధానం ఇచ్చినాడు, నాకు సరిగా గుర్తుకులేదు. అందుకు నేను అలా అయినచో దేవుని తీర్పుకోసం ఎదురుచూడుమని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత ఆ సంవత్సరములోనే అతను మరణించెను. ఎలాంటి గదిలో బంధించవలసిన అవసరం కూడ లేకుండెను. చివరికి అబ్బాస్ అలి పరిస్థితి ఎలా మారింది. ఇది ఆలోచించవలసిన విషయం. ఎంతో ఎత్తును అధిరోహించిన తరువాత ఒక్కసారిగా గుంటలో పడిపోయెను. ఈ పరిస్థితి ద్వారా మనకు తెలియు నీతి ఏమిటనగా ఎవరి గురించి అయినా సంతోకర సువార్త అందినచో అది అప్పటి పరిస్థితులకు అనుగుణముగా పరిమితి అయినదని భావించవలెను. ☆ అనగా ఎప్పటి వరకైతే ఒకరు సంతోషకరమైన పనులు చేయుదురో అప్పటి వరకు అల్లాహ్ తాలా సంతోషమును వ్యక్తపర్చును. పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పినట్లుగా అల్లాహ్ తాలా అవిశ్వాసులపై అనేక చోట్ల తన కోపంను వ్యక్తపర్చెను. కాని తరువాత కాలంలో వారిలో నుండి ఎవరైన విశ్వసించినచో తన కోపంను కరుణగా వ్యక్తపర్చెను. అదే విధముగా అప్పుడప్పుడు తన కరుణ కూడ కోపంలోకి పరివర్తనం చెందుతుంది. అందువలనే హదీస్‌లో ఈ విధముగా ఉల్లేఖించబడినది. ఒక వ్యక్తి ఎన్నో పుణ్యకార్యములు చేసెను. అతనికి స్వర్గమునకు కేవలం ఒక చేయికి సరిపడునంత దూరంలో ఉండగా, దైవ విధి ప్రకారం అతడు నరకవాసుడని వ్రాసి ఉంటుంది. అందుకే చివరి క్షణాలలో అతడు నరకంనకు అర్హుడగునట్టి ఏదో ఒక పని తలపెట్టును ఫలితముగా అతడు నరకంనకు వెళ్ళును. అదే విధముగా మరొక వ్యక్తి స్వర్గస్తుడిగా దైవవిధి లిఖించబడినప్పటికి అతడు నరకపు పనులు చేస్తాడు, అలా అతడికి నరకానికి కేవలం ఒక్క చేయి దూరమే ఉంటుంది. చివరి క్షణాలలో అతని అదృష్టం అతన్ని వరించి ఏదో ఒక పుణ్యకార్యము చేయిస్తుంది. ఆ తరుణంలోనే అతనికి మరణం వచ్చును. ఫలితముగా అతడు స్వర్గంలోకి ప్రవేశించును. కావున నేను చేసిన భవిష్యవాణి పూర్తి అయినది అని అనుటకు నిదర్శనం ఏమిటనగా, మీరు అబ్బాస్ అలి స్వయముగా వ్రాసుకున్న పుస్తకంలో నేను చేసిన భవిష్యవాణి ని కూడ వారు తన స్వహస్తాలతో పొందుపర్చిరి. అది నేటి వరకు అందులో గలదు. అతడు మరణించిన తరువాత నేను ఒకసారి అతనిని స్వప్నంలో చూశాను. అతడు తల నుండి కాళ్ళ వరకు నల్లటి వస్త్రాలను ధరించి ఉన్నాడు. నా నుండి సుమారు 100 అడుగుల దూంలో నిలబడి ఉన్నాడు.ఏదో సహాయం చేయమని అతడు నన్ను అడుగుచుండగా, సమయం దాటిపోయింది , ప్రయోజనం లేదని, మన ఇరువురి మధ్యలో చాలా దూరం ఏర్పడింది. కావున నీకు ఎలాంటి సహాయంను అందించలేను అని నేను సమాధానం ఇచ్చాను.

---

☆ అందుకోసమే ప్రతి నమాజ్‌లో ఈ దుఆను పఠించమని అల్లాహ్ తాలా మనకు నేర్పించడం జరిగింది. (ఈ దుఆ లేకుండా నమాజ్ పూర్తి కాదని కూడ నిశ్చయించడం జరిగింది. غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ ఇదియే ఆ దుఆ. అనగా మేము مُنْعَمْ عَلَيْهِ గా మారిన తరువాత మరల مَغْضُوْبِ عَلَيْهِمْ గా మారకుండా చూడము. కావున దేవుడు అధ్వితీయుడనే విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. భయపడుతుండాలి.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 307)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# సంతాన శిక్షణ - నమాజులు సలుపుట అలవర్చు విషయములో తల్లుల బాధ్యతలు

ఉపన్యాసకురాలు: గౌ॥ షమీమ్ అఖ్తర్ గ్యాని ఖాదియాన్
అనువాదకులు : హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్.

**(11 సంచిక తరువాయి భాగం)**

సోదరీమణులారా! హక్కుల విషయములో ఇస్లాం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించెనని మనలోని ప్రతి ఒక్కరికి తెలుసు. హక్కుల విషయమును వీడినచో సంతాన సంస్కరణ విషయము గురించి మనము చర్చించుకొన్నచో సంతానపు ప్రారంభ సంస్కరణ విషయము గురించి స్త్రీ తన సహజ శక్తి, తమ శారీర పరిస్థితుల వలన పురుషుని గురించి చాలా ఎక్కువ బాధ్యత కలిగియున్నది. ఈ కారణము వల్లనే స్త్రీ ఉనికి నిశ్చయముగా జాతి కొరకు చాలా గొప్ప, గర్వ కారణము. ఈ కోణములో ప్రతి విలువలు గల మానవుని పుష్పములు అభిమానముతో తమ తల్లులు, తమ సోదరీమణుల పాదములలో పడవలెను. మన భావి తరాలు అల్లాహ్ తఆలా ఒడిలో ప్రగతి చెంది, యవ్వనమునకు చేరినప్పుడు అల్లాహ్ తఆలా ప్రేమలో మరణించుటకు కూడ వెనుకాడకుండా యుండుటకు వారిని బాల్యము నుండే సంస్కరించు కర్తవ్యము అహ్మదీయ తల్లులమైన మనపై గలదు. దైవ ప్రేమ మన సంతానములో ఏర్పడుటకు అన్నిటికంటే ముఖ్యమైన విషయము నమాజ్ అనగా సామూహిక నమాజ్ సలుపుటయే. కనుక మనము మన పిల్లలలో బాల్యము నుండే నమాజ్ ఉత్సాహము, నమాజ్ సలుపు తియ్యదనము చూపించవలెను. వారిని బాల్యము నుండే మనము అల్లాహ్ తఆలా తో జోడించవలెను. బాల్యము నుండే అల్లాహ్ తఆలా ప్రేమ వారిలో పుట్టించవలెను. ఇందుకు మన బాలుడు మాటలను అర్థము చేసుకునే వయసుకు చేరినప్పుడు ఈ వస్తువు నీకు అల్లాహ్ తఆలా బహూకరించెనని వారికి చెప్పుట ఎంతో ముఖ్యము.

నమాజ్ సలుపు ఆదేశమిచ్చుచు మన యజమాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఆదేశించిరి.

"హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కథనము ప్రకారము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రళయ దినమున అన్నిటి కంటే ముందు నమాజ్ గురించి మానవులతో ప్రశ్నోత్తరాలు జరుగును. ఇవన్ని మంచిగున్నచో అతడు సఫలుడై అతడు మోక్షము పొందును. ఈ లెక్క చెడిపోయినచో అతడు విఫలుడై నష్టనమునకు గురగును. అతని అనివార్య కర్మలలో ఏమైనా తగ్గినచో అల్లాహ్ తఆలా ఇట్లనును. నా దాసుని కొన్ని అదనపు కర్మలు కూడ యున్నవి. వాటిని లెక్కించుము. అదనపు కర్మలున్నచో వాటి ద్వారా అనివార్య కర్మలను పూరించును. ఇదే విధముగా అతని మిగతా కర్మల పరిశీలన జరుగును." (బుఖారి కితాబ్ మవాఖీతుస్సలాత్)

నమాజ్ ప్రాముఖ్యత, పిల్లలకు బాల్యము నుండే నమాజ్ అలవాటు వేయుట గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"మిగతా అన్ని విషయములు పిల్లలకు నేర్పుతారు. కాని ధార్మిక విషయము గురించి చెప్పబడినచో ఇప్పుడే ఏమవసరము, పెద్దగై నేర్చుకొనునని అంటారు. ఇది చాలా ఘోర తప్పిదము. బాలునికి ఇంకా మంచి చెడు తెలియకముందే, ఇప్పుడే చదువుటకు పంపకూడదని వైద్యులు సూచించినా తల్లిదండ్రులు అతన్ని పాఠశాలకు పంపుతారు....ఆలోచనా వయసుకు చేరకముందు కూడ బాలుని మెదడులో కొన్ని విషయములు నాటుకుపోవాలని వారు కోరుకుంటారు. కాని నమాజ్ గురించి మాత్రము బాలుడు యుక్త వయసుకు చేరినప్పుడు నేర్చుకుంటాడు, ఇంకా బాలుడే కదా అని అంటారు. నమాజ్ కొరకు బాలున్ని నిద్రలేపమని అన్నచో బాలుని నిద్ర చెడిపోవునని అంటారు. కాని పరీక్ష కొరకు ఉదయం పర్యవేక్షకుడు వచ్చుచున్నచో రాత్రంత జాగారము చేయిస్తారు. పర్యవేక్షకుని వద్దకు వెళ్ళుటకు ఎంతో వ్యాకులత చూపుతారు. కాని అల్లాహ్ తఆలా వద్దకు పంపుటకు నిద్రలేపాలని ఆలోచించరు. వాస్తవానికి బాలునికి బాల్యములో ధర్మము నేర్పించవలెను. బాల్యములో ధర్మము నేర్పించనివారి పిల్లలు పెద్దగైన తరువాత కూడ ధర్మము నేర్చుకోరు. కాని ఇబ్బంది ఏమనగా ప్రపంచ పనులకు సూచించబడిన యుక్త వయసు ధర్మము కొరకు సూచించరు. బాల్యములో పిల్లవాడు వస్తువులను చెడగొట్టినచో అతన్ని కోప్పబడుతారు. కాని అల్లాహ్ తఆలా ధర్మమును చెడగొట్టినచో ఏమియును అనరు. ధర్మము నేర్చుకొను వయసు బాల్యమని తల్లిదండ్రులు అర్థము చేసుకోనంత వరకు, మా ప్రభావము బాల్యము నుండే పిల్లలపై పడునని తల్లిదండ్రులు అర్థము చేసుకోనంత వరకు పిల్లలు ధార్మికులు కాలేరు. స్త్రీలు కూడ పురుషుల ఆలోచన ప్రకారము నడవనంత వరకు పిల్లలు ధార్మికులు కాలేరు. ఎందుకనగా పురుషులు ఎల్లప్పుడు పిల్లలతో యుండలేరు. పిల్లలు ఎక్కువగా తల్లులతోనే యుంటారు. ధార్మికురాలైన తల్లులు కూడ పిల్లలకు ధార్మికత నేర్పడం లేదని మనము చూడవచ్చును. నమాజ్‌కు వేళైనప్పుడు బాలుడు నిద్రించుచున్నచో ఇంకా నిద్రించనివ్వమని అంటారు. పిల్లల సంస్కరణ బాల్యము నుండే చేయాలని తల్లులు అర్థము చేసుకోనంత వరకు సఫలము లభించనే లభించదు. కావున మొదటి ఉపదేశమేమనగా పిల్లల సంస్కరణ బాల్యము నుండే చేపట్టగలరు. బాల్యములోనే వారికి ధార్మికతను నేర్పగలరు. తద్వారా వారు ధర్మమును పాటంచువారగుదురు."

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి పుట 127, 128)

మన ప్రియ ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ విషయము గురించి మనకు సూచించుచు ఇట్లనిరి.

"ఈ కాలములో శ్రమించే తల్లులు తమ పిల్లలతో ఐదు లేదా ఐదున్నర సంవత్సర వయసులోనే పవిత్ర ఖుర్‌ఆన్ పూర్తిగా చదివించుచున్నారు. పిల్లలను మూడు లేదా మూడున్నర సంవత్సర వయసులోనే పాఠశాలకు పంపాలని అధిక తల్లులు కోరుకుంటారు. పంపుతారు కూడ. పిల్లలు ఈ వయసులో వాక్యములు కూడ జోడించగలరు. వ్రాయగలరు. కాని నమాజ్, ఖుర్‌ఆన్ నేర్పాలని, చదివించాలని చెప్పినచో ఇంకా పిల్లవాడే అని అంటారు. హదీసులో హిషామ్ బిన్ సాద్‌తో ఇట్లు కథనము గలదు. వారు హమాద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఖబీర్ గారింటికి వెళ్లిరి. బాలుడు నమాజ్ చదవడం ఎప్పుడు మొదలు పెట్టాలని అడిగిరి. వారిట్లనిరి. ఒక వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విషయము ప్రశ్నించెను. అప్పుడు హుజూర్ ఇట్లనిరి. బాలుడు కుడి హస్తము ఎడమ హస్తములో తేడాను గుర్తించడం మొదలు పెట్టినప్పుడు అతనికి నమాజ్ గురించి ఆదేశించగలరు."

(సునన్ అబూదావూద్ కితాబుస్సలాత్)

నమాజులు సలుపుట గురించి ఒక అహ్మదీ తల్లి కర్తవ్యములను సూచించు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఐదు పూటల నమాజ్‌ను విధించెను. వాటిని తగిన రీతిలో సలుపవలెను. తమ పిల్లలు నమాజ్ చేయుచున్నారా లేదా అని వారిని పర్యవేక్షించగలరు. తల్లిదండ్రులు నమాజ్ చదువుచున్నచో పిల్లలు వారంతట వారే దీనిని అలవర్చుకొందురు. ఏది ఏమైనప్పటికి హదీసులో వచ్చినట్లు స్త్రీలు తమ భర్త గృహాలకు పర్యవేక్షకులు. ఇంట్లో గల ధనము, సామాగ్రితో పాటు తన భర్త సంతానమును పర్యవేక్షించుట, రక్షించుట కూడ వారి పెద్ద బాధ్యత. వారి సంతానమును, తన సంతానమును అల్లాహ్ తఆలా సాన్నిహిత్యము పొందుటట్లు తీర్చిదిద్దవలెను. పిల్లలను గమనించుచుండవలెను. గృహములో ఏడు సంవత్సరముల వయసు నుండి నమాజ్ సలుపు అలవాటు పిల్లలకు వేయవలెను. పది సంవత్సరములకు చేరినచో వారు నమాజ్ చేయాలని బాధ్యులుగా చేయవలెను. పిల్లలు నమాజ్‌కు అలవాటు పడినచో వారు ఇతర అనేక దుష్టత్వముల నుండి దూరముండు అనుగ్రహము పొందగలరు. పెద్దగైన తరువాత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి, విశ్వవిద్యాలయములకు వెళ్లి, మిత్రులతో కలిసి కూర్చొని యుక్తవయసులో కొన్ని అసభ్య మాటలు లేదా వృధా, అనవసర విషయములను నేర్చుకుంటారు. ఇందుకే పిల్లలను సంస్కరించు అత్యంత గొప్ప బాధ్యత తల్లిపైనే గలదు. **(14వ పేజిలో చూడుము)**

# జుమా ప్రసంగము

నేను అల్లాహ్ తాలాను విశ్వసిస్తాను అని ప్రకటించే ఒక విశ్వాసి అల్లాహ్ తాలా తమను కేవలం తనను ఆరాధించుటకే సృష్టించాడనే దైవాదేశమును ఎల్లప్పుడు దృష్టియందుంచుకోవాలి. అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు: వమా ఖలఖ్తుల్ జిన్న వ ఇన్సా ఇల్లా లియాఅబుదూన్. (అజ్జారియాత్ :57). అనగా నేను జిన్నాతులను, మానవులను కేవలం నన్ను ఆరాధించుటకే సృష్టించాను.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీయ ఆచరణ గురించి ఉల్లేఖనాలలో ఈ విధముగా గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు నిద్రించే ముందు ఎల్లప్పుడు ఆయతుల్ కుర్సి, సూరహ్ ఇఖ్లాస్, సూరహ్ ఫలక్ మరియు సూరహ్యే నాస్ ఆ చేతులను తమ శరీరంపై వ్రాసుకునేవారు. తల భాగము నుండి శరీరం వరకు అందినంత రాసుకునేవారు.

ఒక ఉల్లేఖనంలో చివరి మూడు ఖుల్‌లు పఠించి శరీరంపై ఊదుకోవడంను గురించి హజ్రత్ ఆయిషా (ర)వివరిస్తూ ఇట్లు తెల్పిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు రాత్రి పడుకునే ముందుతమ అరచేతులను జోడించి వాటిని ఒకసారి ముందుగా ఊది, ఆ తరువాత ఖుల్ హువ అల్లాహ్ అహద్, ఖుల్ అవూజ్ బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్ ఈ మూడు సూరాలను పఠించి అరచేతులో ఊదుకొని తమ శరీరంను అందినంత వరకు రుద్దుకునేవారు. అంతేగాకా తమ తలను, ముఖమును కూడ చేతులతో రాసుకునేవారు. ఈ విధముగా వారు మూడు సార్లు రాసుకునేవారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిత్యం ఇలా చేసినందు వల్లే హజ్రత్ ఆయిషా (ర) కు ఈ విధమైన ఆలోచన వచ్చింది. మరియు వీటి శుభాల ప్రాముఖ్యతను హజ్రత్ ఆయిషా (ర) హుజూర్ (స) బాగా వివరించినారు.

అనగా అల్లాహ్ తాలా వాటి శుభముల మూలముగా వారికి గొప్ప అహారాన్ని అందించాడు. ఫలితముగా వారి పొరుగు వారు కూడ వాటి నుండి ప్రయోజనం పొందు స్థాయికి వారు ఎదిగారు.

ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి నాకు ఖుల్ హువ అల్లాహ్ అహద్ అనే సూరహ్ చాలా ఇష్టమని తెలుపెను. అందుకు ప్రవక్త (స) ఈ సూరహ్‌ను ప్రేమించడం వలన అది నిన్ను స్వర్గమునకు చేర్చుతుంది అని సెలవిచ్చిరి.

దైవం తన అస్థిత్వం మరియు లక్షణాలలో, వైభవంలో ఒక్కడే. అతనికి భాగస్వాములేవరు లేరు. అందరు అతని అవసరం ఉన్నవారే. అతనితోనే అణువణువు జీవితం పొందుతుంది. సర్వ సృష్టికి మూలం అతడే. ( ప్రపంచానికి లాభాన్ని చేకూర్చేది, వెలుగును ఇచ్చేది అతని అస్థిత్వమే. అతని నుండే ప్రకాశపు చెలిమలు పుట్టుకొచ్చును.) అంతేగాని అతడు ఎవరి ప్రకాశాన్ని అందుకోడు.

వీరిలో ఒకరు ఇస్లాం శత్రువులు, వీరు ఇస్లాం బోధనలను విమర్శిస్తున్నారు. మరొకరు ఇస్లాం పండితులు (ఉలమాలు) వీరు తప్పులను వీడకుండా ప్రజలను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు వ్యతిరేకముగా రెచ్చగొట్టుటలో నిమగ్నమై ఉన్నారు.

వీరిలో పాకిస్తాన్ ఉలమాలు ముందు వరసలో ఉన్నారు. కావున ఇటువంటి పరిస్థితులలో ముఖ్యముగా పాకిస్తాన్ అహ్మదియ్యులు ఈ సున్నత్‌ను ఆచరించాలి.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 16 ఫిబ్రవరి 2018 ( 16 తబ్లీఘ్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

నేను అల్లాహ్ తాలాను విశ్వసిస్తాను అని ప్రకటించే ఒక విశ్వాసి అల్లాహ్ తాలా తమను కేవలం తనను ఆరాధించుటకే సృష్టించాడనే దైవాదేశమును ఎల్లప్పుడు దృష్టియందుంచుకోవాలి. అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు: వమా ఖలఖ్తుల్ జిన్న వ ఇన్సా ఇల్లా లియాఅబుదూన్. (అజ్జారియాత్ :57). అనగా నేను జిన్నాతులను, మానవులను కేవలం నన్ను ఆరాధించుటకే సృష్టించాను. అనంతరం అల్లాహ్ తాలా మనకు ప్రార్థన పద్ధతులను నేర్పినాడు. వీటిలో ఆచరణీయ భాగము గలదు. అనగా బాహ్యా కదలికలు, ప్రార్థన వ్యాఖ్యాలు కూడ గలవు. వీటినే స్మరణలు అని కూడ అనవచ్చును. నమాజ్‌లో ఈ రెండు అంశాలు గలవు. అనగా బాహ్యా కదలికలు, స్మరణలు. స్మరణలతో పాటు దుఆలు కూడ గలవు. మరియు నమాజ్‌లే గాకా దుఆలు, స్మరణలు కూడ గలవు. వీటితో అల్లాహ్ తాలాను జ్ఞప్తి చేసుకోవడం ఒక విశ్వాసి కర్తవ్యం. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా అనేక మంది ప్రవక్తల ద్వారా పలు దుఆలను మనకు నేర్పినాడు. మనము వాటిని నమాజ్‌లో కూడ చదువవచ్చును. మరియు ఖాళి సమయాలలో కూడ చదువవచ్చును. చదువుతుంటాము కూడ. ప్రజలు నాకు ఉత్తరాలు వ్రాస్తూ మేము ఫలాన సమస్యలలో చిక్కుకున్నాము, ఫలాన బాధలు గలవు. కనుక మేము స్మరించుటకు ఏదో ఒక దుఆ, స్మరణ సూచించమని వ్రాస్తుంటారు. వాటిని చదివి తమ ఇబ్బందులను దూరం చేసుకోవచ్చునని భావిస్తుంటారు. అలాంటి వారికి నేను నమాజ్‌ల పట్ల శ్రద్ధ చూపమని, సాష్టాంగ సమయాలలో దుఆలు అధికముగా చేయగలరని, నమాజ్‌లలో దుఆలు చేయాలని, తమ అల్లాహ్ తాలాతో సహాయమును అర్జించమని సూచిస్తుంటాను. కాని నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాంప్రదాయం ప్రకారం, వారు స్మరించిన, అల్లాహ్ తాలా నుండి అవతరించిన కొన్ని దుఆలను గూర్చి మీ ముందు ప్రస్తావించ దలిచాను. వీటిని అధ్యాయనం చేసి మానవుడు దైవ ఏకత్వంను గూర్చి తెలుసుకోవడమే గాకా, అన్ని రకాల దుర్మార్గాల నుండి రక్షింపబడి, అల్లాహ్ రక్షణ మరియు ఆశ్రయంలోకి వస్తాడు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రమం తప్పకుండా రాత్రి నిద్రించేముందు ఈ దుఆలను పఠించేవారు. తమ అనుచరులను కూడ ఈ దుఆలను పఠించమని సూచించేవారు. మరియు అనేక చోట్ల వాటి ప్రాముఖ్యతను కూడ తెల్పినారు. వాటి ప్రయోజనాలను కూడ తెల్పినారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీయ ఆచరణ గురించి ఉల్లేఖనాలలో ఈ విధముగా గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు నిద్రించే ముందు ఎల్లప్పుడు ఆయతుల్ కుర్సి, సూరహ్ ఇఖ్లాస్, సూరహ్ ఫలక్ మరియు సూరహ్యే నాస్ ఆ చేతులను తమ శరీరంపై వ్రాసుకునేవారు. తల భాగము నుండి శరీరం వరకు అందినంత రాసుకునేవారు.

ఇలా వారు క్రమం తప్పకుండా చేసేవారు. అందుకే ఇది సున్నత్

అనబడుతుంది. దీనిని ప్రతి ముస్లిం ఆచరించాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సున్నత్‌లన్నింటిని ఆచరించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అహ్మదీయులమైన మన అందరికి సూచించారు. కావున మనము దీనిని ఆచరించు విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలి. మనము జీవిస్తున్న ఈ పరిస్థితులలో మన ఆధ్యాత్మిక, ప్రాపంచిక అవసారల కొరకే కాకుండా, జమాఅత్ అవసరాల కొరకు దుఆలు, నమాజ్‌లు, స్మరణల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అదే విధముగా శత్రువుల ఈర్ష్య, నేటి సంక్షోభ స్థితి, ఆందోళనల నుండి సురక్షితముగా ఉండడం కోసం అతి ముఖ్యమైన భాధ్యతగా భావించి వీటి వైపు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

ఈ స్మరణలు, ఆయతుల ప్రత్యేకత మరికొన్ని అహాదీసులలో కూడ మనకు లభిస్తుంది. వాటిని నేను మీకు తెలుపుతాను.

ఆయతుల్ కుర్సి గురించి నేను రెండు వారల క్రితమే వివరించాను.

నేడు పవిత్ర ఖుర్ఆన్ యొక్క చివరి మూడు సూరాల ప్రాముఖ్యతను గూర్చి అహాదీసుల ఆధారముగా మీకు తెలిపెదను. వీటిని పఠించమని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు పదే పదే సూచించారు.

ఒక ఉల్లేఖనంలో చివరి మూడు ఖుల్‌లు పఠించి శరీరంపై ఊదుకోవడంను గురించి హజ్రత్ ఆయిషా (ర)వివరిస్తూ ఇట్లు తెల్పిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు రాత్రి పడుకునే ముందుతమ అరచేతులను జోడించి వాటిని ఒకసారి ముందుగా ఊది, ఆ తరువాత ఖుల్ హువ అల్లాహ్ అహద్, ఖుల్ అవూజ్ బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్ ఈ మూడు సూరాలను పఠించి ఆరచేతులో ఊదుకొని తమ శరీరంను అందినంత వరకు రుద్దుకునేవారు. అంతేగాకా తమ తలను, ముఖమును కూడ చేతులతో రాసుకునేవారు. ఈ విధముగా వారు మూడు సార్లు రాసుకునేవారు.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ ఫజలుల్ మౌవూజతైన్)

ఇలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిత్యం చేసేవారు. కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరిసారి అనారోగ్యమునకు గురి అయినప్పుడు హజ్రత్ ఆయిషా (ర) స్వయముగా ఈ దుఆలను చదివి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేతులపై ఊది వారి చేతులను వారి శరీరముపై రుద్దేవారు. కావున హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఎప్పుడైనా అనారోగ్యమునకు గురి అయినప్పుడు ఈ సూరాలను పఠించి తమపై ఊదు మనేవారు. కనుక వారు తీవ్ర అనారోగ్యమునకు గురి అయినప్పుడు నేను ఈ సూరాలను పఠించి వారిపై వారి చేతులపై ఊది వారి శుభప్రదమైన శరీరంను రుద్దేదానిని.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ ఫజలుల్ మౌవూజతైన్)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిత్యం ఇలా చేసినందు వల్లే హజ్రత్ ఆయిషా (ర) కు ఈ విధమైన ఆలోచన వచ్చింది. మరియు వీటి శుభాల ప్రాముఖ్యతను హజ్రత్ ఆయిషా (ర) హుజూర్ (స) బాగా వివరించినారు.

ఈ సూరాల శుభములను, ప్రాముఖ్యతలను గురించి సహబాలకు ఏ విధముగా వివరించినారు అన్ని విషయంను గురించి హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ (ర) ఇట్లు తెల్పినారు: నేను రసూలుల్లాహ్ (స) తో భేటి అయినప్పుడు, హుజూర్ (స) ముందుకు వచ్చి నా చేతిని పట్టుకొని ఇట్లనిరి, ఓ ఉఖ్బా బిన్ ఆమిర్ ! నేను నీకు బైబిల్, తౌరాత్ మరియు జబూర్, ఫుర్ఖాన్ అజీమ్ (ఖుర్ఆన్) లో అవతరించిన సూరాలలో ఉత్తమమైన సూరాలను గూర్చి తెల్పనా?. అందుకు నేను తప్పక తెల్పగలరని విన్నవించుకొంటిని. అనంతరం వారు “ ఖుల్ హుల్లాహ్ అహద్, ఖుల్ అవూజ్ బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజ్ బిరబ్బిన్నాస్ ” లను చదివి వినిపించిరి. (ఆ తరువాత ) ఇలా అన్నారు. ఓ ఉఖ్బా! నీవు వీటిని మర్చి పోకుము. వీటిని చదువకుండా రాత్రి వేళ నిద్రించకుము అని ఉపదేశించిరి. అందుకు ఉఖ్బా ఇలా తెల్పినారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీటిని మర్చిపోకుమని తెల్పినా నాటి నుండినేను వాటిని మర్చిపోలేదు. అంతేగాకా నేను వీటిని పఠించకుండా ఒక్క రాత్రి కూడ నిద్రించలేదు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, హదీస్ సంఖ్య 17467)

వారు (స) నీవు దీనిని మర్చిపోకుము మరియు వీటిని చదువకుండా నిద్ర పోకుమని అన్నారంటే వారు (స) స్వయముగా వీటిని ఎంతగా పఠించేవారో అర్థమవుతుంది. అల్లాహ్ తాలా హక్కులపై, ఆదేశాలపై మరియు దుఆలపై అందరి కంటే ఎక్కువగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంగారే అమలు చేసేవారు. అందుకే ఇతరులకు ఉపదేశించేవారు.

సూరహ్ ఇఖ్లాస్ ప్రాముఖ్యతను గూర్చి అనగా ఖుల్ హువ అల్లాహ్ అహద్‌తో ప్రారంభమయ్యే సూరహను గురించి ఒక హదీస్‌లో ఇలా కలదు. హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (ర) ఈ విధముగా ఉల్లేఖించిరి. ఒక వ్యక్తి ఒకరిని ఖుల్ హువ అల్లాహ్ అహద్ సూరాను పదే పదే పఠించడాన్ని చూసితెల్లవారిన తరువాతా వ్యక్తి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లంనకు విషయమునంతయు తెల్పినారు. వీరు ఆ వ్యక్తిని తక్కువచేసి, హేళన చేస్తూ పిర్యాదు రూపంలో ప్రవక్త (స) తెల్పినారు. అప్పుడు అల్లాహ్ ప్రవక్త ఇలా సెలవిచ్చినారు. నా ప్రాణం ఎవరి చేతిలో ఉన్నదో అట్టి శక్తిపై ప్రమాణం చేస్తున్నాను. ఈ సూరహ్ పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడవ వంతుకు సమానం.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ ఖుల్ హువ అల్లాహ్ అహద్)

కావున హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (ర) ఈ సూరహ్‌ను సవివరంగా తెల్పుచూ మరొక చోట ఇట్లనిరి. ప్రవక్త (స) తమ అనుచరులను ఇలా ప్రశ్నించిరి. మీలో ఎవరైనా ఒక రాత్రిలోనే పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడవ వంతు చదువగలరా? ఈ విషయం అనుచరులకు అసాధ్యమనిపించింది. వారన్నారు. ఓ అల్లాహ్ ప్రవక్త (స)! ఒక్క రాత్రిలోనే మూడవ వంతు చదువు శక్తి మాలో ఎవరికి ఉంది. అందుకు ప్రవక్త (స) ఇలా తెల్పిరి. అల్లాహ్ అహద్, అల్లాహ్ సమద్ అనగా సూరహ్ ఇఖ్లాస్. ఈ సూరహ్ పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడవ వంతుకు సమానం.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలుల్ ఖుర్ఆన్, బాబ్ ఖుల్ హువ అల్లాహ్ అహద్)

సూరహ్ ఇఖ్లాస్ ఖుర్ఆన్ కరీంకు మూడవ భాగముకు సంబంధించిన సహి ముస్లింలోని ఒక ఉల్లేఖనంలో ఇలా గలదు. హజ్రత్ అబూహురైర (ర) ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి. మీరందరు ఏకమవ్వండి. నేను మీకు పవిత్ర ఖుర్ఆన్ యొక్క మూడవ భాగమును చదివి వినిపిస్తాను అని అందరిని మస్జిద్‌లో ప్రోగు చేసినారు. తరువాత ప్రవక్త (స) బయటికి విచ్చేసి ఖుల్ హువ అల్లాహ్ అహద్ పఠించినారు. ఆ తరువాత తిరిగి వెళ్ళిపోయినారు. ఆకాశం నుండి ఏదైన వార్త అనగా దైవవాణి అంది ఉంటుంది. అందుకే వారు (స) ఇంట్లోకి వెళ్ళిపోయినారని మాలో ఒకరు అన్నారు అని అనుచరులు వ్యాఖ్యానించారు. ప్రవక్త (స) మళ్ళి బయటికి వచ్చిఇలా తెల్పినారు. నేను మీ ముందు ఖుర్ఆన్ యొక్క మూడవ భాగమును పఠిస్తానని తెల్పినాను కదా!, కావున శ్రద్ధగా ఆలకించండి. సూరహ్ ఇఖ్లాస్ ఖుర్ఆన్ యొక్క మూడవ భాగముతో సమానం.

(సహి ముస్లిం, కితాబుల్ స్వలాత్, బాబ్ ఫజాయిలుల్ ఖుల్ హువ అల్లాహ్ అహద్)

ప్రవక్త (స) దీనిని మూడవ భాగము అని ఎందుకు అన్నారు?. ఎందుకనగా ఖుర్ఆన్ కరీంను దైవ ఏకత్వాన్ని నిరూపించుటకు, దాని స్థాపన కొరకు అల్లాహ్ తాలా అవతరింప జేసినాడు. ఈ సూరహ్‌లో దైవ ఏకత్వం చాలా స్పష్టముగా మరియు సంపూర్ణమైన రీతిలో ప్రస్తావించబడింది. కావున దీని పదాలపై శ్రద్ధ చూపినచో మరియు ఆచరించినచో మనిషి నిజమైన దైవ ఏకత్వాన్ని పాటించగలడు. మరియు ఖుర్ఆన్ కరీంను ఏక దైవ వాక్కులుగా భావించి ఆచరించినప్పుడు, నిజమైన దైవ ఏకత్వాన్ని అర్థం చేసుకున్నవారు, దానిని స్థాపించువారు అవుతారు. మరియు ఖుర్ఆన్ కరీం బోధనలను పూర్తిగా ఆచరించే భాగ్యము లభిస్తుంది.

అయితే మానవుడు కేవలం సూరహ్ ఇఖ్లాస్‌నే పఠించి నేను పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క మూడవ భాగమును పఠించినానని భావించకూడదు. దీని అర్థం ఏమిటనగా, మీరు దీనిని పఠించి దైవ ఏకత్వంపై స్థిరముగా నిలిచి, దీనిపై అమలు చేయండి.

అదే విధముగా కొన్ని ఉల్లేఖనాలలో మరి కొన్ని ఆయతులను గూర్చి కూడ ప్రవక్త (స) ఇది ఒక భాగమని, ఇది నాల్గవ భాగమని అన్నారు. ఇదే విషయాన్ని తీసుకున్నచో ప్రజలు ఇలాంటి కొన్ని సూక్తులను పఠించిమేము ఖుర్‌ఆన్ మొత్తంను పఠించామని అందురు. ప్రవక్త (స) వారి ఉద్దేశమేమనగా, మీరు వీటిని అనుసరించి ఖుర్‌ఆన్‌ను శ్రద్ధగా పఠించండి. ఆపై దైవ ఏకత్వ స్థాపనకు కృషి చేయండి. అప్పుడే మీరు ఖుర్‌ఆన్ ను పఠించిన వారగుదురు. ఖుర్‌ఆన్ కరీం అనగా ఏమిటి? దైవ ఏకత్వ స్థాపన గూర్చియే ఖుర్‌ఆన్ బోధిస్తుంది. ఇందు కొరకు ప్రతి మానవుడుప్రయత్నించాలి. దుఆలు చేయాలి.

మరల హజ్రత్ ఆయిషా (స) ఒక ఉల్లేఖనంను ఈ విధముగా తెల్పిరి. ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తిని ఒక సైన్యానికి సైన్యాధికారిని చేసి యుద్ధానికి పంపిరి. అతడు తమ తోటి వారికి నమాజ్ చదివిస్తూ ఖుల్ హువ అల్లాహ్ అహద్ సూరహ్ పఠనంతో నమాజ్‌ను ముగించేవాడు. ఈ విషయాన్ని అనుచరులు తిరిగి వచ్చినప్పుడు ప్రవక్త (స) కు విన్నవించిరి. అప్పుడు ప్రవక్త (స) అతడు ఎందుకు ఇలా చేసినాడో అతడినే అడిగి తెలుసుకుందామని సమాధానమిచ్చిరి. అందుకు అతడు ఇది దయామయుడైన అల్లాహ్ సులక్షణాలు గల సూరహ్ అయినందున ఇది నాకు చాలా ఇష్టమైనదని సమాధానం ఇచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా అయినచో అల్లాహ్ కూడ అతనిని ఇష్టపడుచున్నాడని అతనికి తెలుపమని శుభవార్త నందించిరి.

(సహి ముస్లిం, కితాబుల్ స్వలాత్, బాబ్ ఫజాయిలుల్ ఖుల్ హువ అల్లాహ్ అహద్)

ఈ విషయంను గూర్చియే బుఖారి షరీఫ్‌లోని ఒక హదీస్‌లో ఇలా గలదు. హజ్రత్ అనస్ (ర) ఆ హదీస్‌ను ఉల్లేఖించిరి. అన్సారులలో ఒక వ్యక్తి మస్జిద్ ఖుబాలో ఇమాంగా నియమించబడెను. అతడు ప్రతి నమాజ్‌లోని ముందు రకాతులో సూరహ్ ఇఖ్లాస్‌ను పఠించెవాడు. ఆ తరువాతయే ఇతర సూరహ్‌ను పఠించేవాడు. ప్రతి రకాత్‌లో ఇలా చేసేవాడు. అందుకు వారి తోటి వారు నీవు ప్రతి రకాతులో సూరహ్ ఇఖ్లాస్‌ను పఠిస్తున్నావు, ఆ తరువాత మరొక సూరహ్‌ను పఠిస్తున్నావు. కావున నీవు ఏదేని ఒకే సూరహ్‌ను పఠించుము లేదా ఈ సూరహ్‌ను వదిలి వేయుము అని అన్నారు. అప్పుడు వారు నేను దానిని విడిచి పెట్టను. మీరు నా ఇమామత్‌ను ఇష్టపడినచో నేను నమాజ్ చేయించదను లేనిచో ఇమామత్‌ను వదిలి వేస్తాను అని తెల్పిరి. అంటే నేను ఇమామత్‌ను వదిలివేయుటకు సిద్ధముగానే ఉన్నాను కాని ఈ సూరహ్‌ను వదిలివేయను.వారు తామందరిలో వీరిలో ఉత్తమునిగా భావించేవారు కావున వారిని ఇమామత్ నుండి తొలిగించుటకు ఇష్టపడకుండిరి. కాని ప్రవక్త (స) సందర్శనకు వచ్చినప్పుడు ఈ విషయాన్ని వారికి తెల్పినారు. వారు (స) ఇలా ప్రశ్నించిరి. నీ తోటి వారు నీకు చెప్పినది వినకుండా నిన్ను ఏది అడ్డుకొనెను?. అంతేగాకా ఏ కారణం చేత నీవు ఈ సూరహ్‌ను ప్రతి రకాత్‌లో చదువుచున్నావు?. అందుకు వారు ఇది నాకు చాలా ఇష్టమైన సూరహ్ అని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) ఈ సూరహ్ పట్ల నీకు ఉన్న ప్రేమయే నిన్ను స్వర్గమునకు తీసుకవెళ్ళును అని తెల్పినారు.

(సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ అల్ జమాలయిన్ సూరతైన్ ఫిల్ కరఅతి)

హజ్రత్ ఉబై బిన్ కఅబ్ (ర) ఇలా తెల్పిరి. విగ్రహారాధకులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నీ ప్రభువు లక్షణాలలో కొన్నింటిని మాకు తెలుపమని అడిగినప్పుడు అల్లాహ్ తాలా ఖుల్ హువ అల్లాహ్ అహద్ అనే సూరహ్‌ను అవతరింపజేసినాడు. కావున సమద్ అంటే అతను ఎవరికి తండ్రి కాడు. అలాగే అతనికి ఎవరు తండ్రి లేడు. ఎందుకనగా పుట్టిన ప్రతి ప్రాణి మరణించుట అనివార్యము. మరియు వారసులు లేని ప్రాణి ఏది లేదు. కావున వైభవంతుడైన అల్లాహ్‌కు మరణం లేదు. కావున అతనికి వారసులు లేరు. వలమ్ యకుల్లహు కుఫువన్ అహద్ అనగా అతనిని పోలిన వారు మరెవ్వరు లేరు. అతని వంటి వారు లేరు. అదే విధముగా ఆయనకు ప్రతి రూపం లేదు.

(సునన్ తిర్మిజి, అబువాబ్ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, బాబ్ వమిన్ సురతిల్ ఇఖ్లాస్)

ఈ విషయమునే హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. ప్రజలు పరస్పరం ప్రశ్నించుకుంటారు. సృష్టిలో సర్వాన్ని అల్లాహ్‌యే పుట్టించినప్పుడు, మరి అల్లాహ్‌ను ఎవరు పుట్టించారు?. (ఈ విధమైన ప్రశ్నలు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో కూడ అడుగేవారు. ఇప్పుడు కూడ అడుగుచున్నారు. మీకు ఇటువంటి ఆలోచనలు కలిగినప్పుడు ఖుల్‌హువ అల్లాహ్ అహద్ అనే సూరహ్‌ను పూర్తిగా పఠించుమని ప్రవక్త (స) తెల్పినారు. (అనగా సూరహ్ ఇఖ్లాస్ చదువండి. దాని అర్థాన్ని పరిశీలించినచో అల్లాహ్ తాలాను ఎవరు పుట్టించలేదని మీకు అర్థమవుతుంది. దేవుడు ఆది నుండి ఉన్నాడు. అంతం వరకు ఉండును)షైతాన్ నుండి రక్షణ కోరిన వారికి ఎవరు ఎలాంటి నష్టాన్ని కల్గించలేరు.

(అబానతుల్ కుబ్రా, )

(హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. నేను ప్రవక్త (స) సన్నిహిత్యంలో ఉన్నాను. ఒక వ్యక్తి ఖుల్‌హువ అల్లాహ్ అహద్, అల్లాహ్ సమద్ అనే సూరహ్‌ను పఠిస్తుండగా హుజూర్ (స) విని లిఖించబడినదని అన్నారు. ఓ అల్లాహ్ ప్రవక్త! ఏమి లిఖించబడినదని నేను ప్రశ్నించగా, హుజూర్ (స) ఈ వ్యక్తి ఎంతో స్వచ్ఛతతో పఠించుచున్నాడు. కావున అతడు స్వర్గస్తుడని లిఖించబడినదని సెలివిచ్చిరి.

(సునన్ తిర్మిజి, బాబ్ సూరహ్ ఇఖ్లాస్)

హజ్రత్ సోహెల్ బిన్ సఅద్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఒక వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తన పేదరికంను గూర్చి తెలుపుకొనగా, హుజూర్ (స) ఇలా సెలవిచ్చిరి. నీవు నీ ఇంట్లోకి ప్రవేవించినప్పుడు ఇంట్లో ఎవరైన ఉన్నచో వారికి అస్సలాము అలైకుం అని అనుము. నీ రక్షణ కోరుకో, సలాంకు సమాధానం నీకు దొరకుతుంది. మరియు ఒకసారి ఖుల్ హువ అల్లాహ్ అహద్‌ను పఠించుము. ఆ వ్యక్తి అలాగే పాటించడం ప్రారంభించగా అల్లాహ్ తాలా అతని ఇంట్లో కల్గించిన శుభముల వలన అతని పొరుగు వారు కూడ ఆయా అనుగ్రహములను పొందగల్గినారు.

అనగా అల్లాహ్ తాలా వాటి శుభముల మూలముగా వారికి గొప్ప అహోరాన్ని అందించాడు. ఫలితముగా వారి పొరుగు వారు కూడ వాటి నుండి ప్రయోజనం పొందు స్థాయికి వారు ఎదిగారు.

కావున ఎప్పుడైతే మానవుడు దైవ ఏకత్వ విద్యను నేర్చుకొని పాటించునప్పుడు, మరియు సర్వ శక్తులకు, సామార్థ్యలకు అల్లాహ్ తాలాయే యజమాని అని భావించినప్పుడు అల్లాహ్ తాలా లెక్కకు మించి ప్రసాదించుతాడు. మరొక చోట ఒక నిజమైన విశ్వాసికి తన ఊహకు అందని

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

మార్గాలలో ఆహారాన్ని ప్రసాదిస్తాడు అని అల్లాహ్ తాలా తెల్పినాడు.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర) ఇలా ఉల్లేఖించెను. ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి నాకు ఖుల్ హువ అల్లాహ్ అహద్ అనే సూరహ్ చాలా ఇష్టమని తెలుపెను. అందుకు ప్రవక్త (స) ఈ సూరహ్‌ను ప్రేమించడం వలన అది నిన్ను స్వర్గమునకు చేర్చుతుంది అని సెలవిచ్చిరి.

మరియు హజ్రత్ జాబిర్ (ర) ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. ప్రతిరోజు 50 సార్లు ఖుల్ హువ అల్లాహ్ అహద్‌ను చదివిన వారిని లేచి స్వర్గములోకి ప్రవేశించుమని ప్రళయ దినమున సమాధి నుండి పిలువబడుతుంది.

నజ్జాషికి సోదరి కుమారుడు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సేవలందించే ఇబ్నే దేల్మి ఉల్లేఖనం ప్రకారం హుజూర్ (స) ఇలా సెలవిచ్చిరి. నమాజ్‌లో గాని లేదా ఇతర సమయాలలో గాని ఎవరైతే ఖుల్ హువ అల్లాహ్ అహద్‌ను 100 సార్లు పఠించెదరో అల్లాహ్ తాలా వారికి అగ్ని నుండి విముక్తిని కల్గించును.

ఇది సూరహ్ ఇఖ్లాస్ ప్రాముఖ్యత. కావున రాత్రి పూట మనము వీటిని చదివినప్పుడు అల్లాహ్ తాలా ఏకత్వాన్ని దృష్టిలో ఉంచుకొని మనము దీనిని చదువాలి. మనము అల్లాహ్ తాలా అహద్ అని పలికినప్పుడు వెంటనే మనకు సమద్ యొక్క స్థాయి, స్థానము మన ముందు ప్రత్యక్షం కావలెను. సమద్ అనగా ఎవరి అవసరం లేనివాడు. మరియు ఎల్లప్పుడు అంతం లేనిది. ఎన్నడు నాశనం కానిది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇదే విషయాన్ని ఇలా తెల్పినారు. సమద్ అర్థమేమనగా, ఆ శక్తి తప్ప మిగితావన్ని అంతమై పోవును. అనగా పుట్టిన ప్రతి వస్తువు నాశనమగును. కాని అల్లాహ్ తాలా అస్థిత్వం ఎన్నడు అంతం కానిది.

(బరాహీనే అహ్మదియ్య, పుట 433, తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 4, పుట 756)

ప్రజలు సమద్ అనగా ఎవరి అవసరం లేనివాడని భావిస్తుంటారు. ఎవరి అవసరం లేనివాడు అంటేనే ఎన్నటికి నాశనం లేనివాడని అర్థం. మరియు అతన్ని పోలిన శక్తి మరొకటి జన్మించదు. ఇటువంటి దేవుడే మా దైవం అతడు ఎప్పటి నుండో ఉన్నాడు. మరియు శాశ్వతముగా ఉంటాడు.

మరల వారి(అ) ఇట్లనిరి: దైవం తన అస్థిత్వం మరియు లక్షణాలలో, వైభవంలో ఒక్కడే. అతనికి భాగస్వాములేవరు లేరు. అందరు అతని అవసరం ఉన్నవారే. అతనితోనే అణువణువు జీవితం పొందుతుంది. సర్వ సృష్టికి మూలం అతడే. ( ప్రపంచానికి లాభాన్ని చేకూర్చేది, వెలుగును ఇచ్చేది అతని అస్థిత్వమే. అతని నుండే ప్రకాశపు చెలిమలు పుట్టుకొచ్చును.) అంతేగాని అతడు ఎవరి ప్రకాశాన్ని అందుకోడు. (అనగా అతనికి ప్రకాశాన్ని అందించే వారు ఎవరు లేరు. అతడే ప్రపంచానికి ప్రకాశంను అందిస్తున్నాడు.) అతడు ఎవరికి తండ్రి కాదు. కొడుకు కాదు. ఎలా ఉంటారు?. అతడి వలే ఎవరు లేరు. దైవ ఔన్నత్యాన్ని ఖుర్‌ఆన్ పదే పదే చూపుతూ అతని వైభవము వైపు ప్రజల దృష్టిని మరల్చి దైవ హృదయాలను మార్చువాడని తెల్పింది. అతడు నిర్జీవుడు కాదు. బలహీనుడు కాదు. మరియు నిర్దయుడు కాదు. శక్తి లేనివాడు కాదు.

(ఇస్లాం ఉసూల్‌కి ఫిలాసఫి, పుట 103, తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 4, పుట 757)

సూరహ్ ఇఖ్లాస్, సూరహ్ ఫలఖ్, సూరహ్ నాస్ అవతరణ గురించి తెల్పుచూ హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమీర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చినారు. ఈ రోజు రాత్రి గతంలో ఎన్నడు చూడనటు వంటి సూక్తులు అవతరించాయి. అవి ఏమిటనగా, ఖుల్ హువ అల్లాహ్ అహద్ మరియు ఖుల్ అవూజుబిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజ్ బిరబ్బినాస్.

(సహీ ముస్లిం కితాబుస్సలాత్ బాబ్ ఫజల్ ఖిరాత్ మౌవూజతైన్)

హదీస్‌లలో ఈ మూడు ఖుల్‌లను పఠించే ప్రాముఖ్యతను గూర్చి ఇలా ఉల్లేఖనములు గలవు. హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ జహానీ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి ఒక యుద్ధ ప్రయాణంలో నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రమును ముందుకు నడిపిస్తున్నాను. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు.ఓ ఉఖ్బా! చదువుము. నేను వారు చెప్పునది చదువెదనని వారి వైపు ముఖము త్రిప్పినాను. మరి కొంత సమయం తరువాత ఓ ఉఖ్బా చదువుము!. అని మళ్ళీ అనిరి. హుజూర్ (స) ఏమి బోధించెదరు! అని నేను మరల నా ముఖము వారి (స) వైపు త్రిప్పినాను. మరి కొంత సమయం తరువాత మరల అదే విధముగా ఆదేశించిరి. అందుకు ఏమి చదువవలెను అని నేను అడిగినాను. అందుకు హుజూర్ (స) సూరహ్ ఇఖ్లాస్‌ను అనగా ఖుల్ హువ అల్లాహ్ అహద్‌ను పూర్తిగా పఠించిరి. ఆ తరువాత హుజూర్ (స) ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్‌ను పఠించిరి. అప్పుడు నేను కూడ హుజూర్ (స) తో పఠించితిని, ఆ తరువాత హుజూర్ (స) ఖుల్ అవూజ్ బిరబ్బిన్నాస్‌ను చివరి వరకు పఠించిరి. నేను కూడ హుజూర్ (స) తో పఠించాను. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా సెలవిచ్చిరి. ఏ వ్యక్తి కూడ ఈ సూరహ్‌లతో లేదా వాఖ్యాలతో అల్లాహ్ తాలా రక్షణ పొందలేకుండా ఉండలేడు.

(సునన్ నిసాయి, హదీస్ 5430)

అనగా ఈ సూరాహ్‌లను పఠించిన వ్యక్తులు అల్లాహ్ తాలా రక్షణలోకి వస్తారు. ఎన్నడు వృధాకారు. అన్నిరకాల ఉపద్రవాల నుండి రక్షించబడుతారు. అల్లాహ్ యొక్క రక్షణను ఆర్జించుటకు ఇంతకన్న మరొక ఉత్తమమైన మార్గము లేదు. హదీస్‌లలో కూడ ఈ విషయము ఎంతో స్పష్టముగా మనకు కనిపిస్తుంది. అల్లాహ్ తాలా రక్షణను కోరెందుకు ఇంతకన్న ఉత్తమ మార్గము మరొకటి లేదు.

సూరహ్ ఫలఖ్ మరియు నాస్‌లను గూర్చి హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమీర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఒక ప్రయాణంలో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె కళ్ళేమును పట్టుకొని నడిపిస్తున్నాను. హుజూర్ (స) ఓ ఉఖ్బా! నేను నీకు రెండు గొప్ప సూరాహ్‌లను నేర్పించనా?. వాటి పఠనము చాలా శ్రేష్టము మరియు ప్రయోజన కరం. అందుకు నేను ఓ అల్లాహ్ ప్రవక్త! తప్పక నేర్పండి అని వేడుకొంటిని. అప్పుడు హుజూర్ (స) ఖుల్ అవూజ్ బిరబ్బిల్ ఫలఖ్ మరియు ఖుల్ అవూజ్ బిరబ్బిన్నాస్‌ను పఠించిరి. నమాజ్ ముగిసిన తరువాత ప్రవక్త (స) నా వైపు తిరిగి ఓ ఉఖ్బా! అలా చూస్తున్నావు ఎందుకు? అని అడిగినారు. (ప్రవక్త (స) చాలా చిన్న సూరహ్ చదివినారని అనుకొని ఉండవచ్చునని భావించిరి)


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

(సునన్ అబూదావూద్, హదీస్ సంఖ్య 1462)

మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు. హజ్రత్ అబూ సయీద్ (ర) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముహమ్మద్ (స) జిన్నాతుల నుండి మానవుల నుండి శరణు కోరుకునే వారు. ఈ మూడు సూరాహ్‌లు అవతరించిన తదుపరి నుండి హుజూర్ (స) ఇతర దుఆలను వదిలిపెట్టి వీటినే అధికముగా పఠించేవారు. ఇతర దుఆలను వదిలిపెట్టి ఈ దుఆలనే అధికముగ పఠించేవారు అనే విషయం వీటి ప్రాముఖ్యతను తెల్పుచున్నది.

(సునన్ ఇబ్నే మాజా, హదీస్ 3511)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఇలా తెల్పినారు. ఓ ఇబ్నే అబ్బాస్! శరణు పొందే వాటన్నింటి కంటే ఉత్తమమైన వ్యాఖ్యాలను నేను నీకు నేర్పించనా? అందుకు ఓ అల్లాహ్ ప్రవక్త! తప్పక నేర్పించండి అని నేను వేడుకొంటిని. శరణు కోరు వారు, శరణు కోరేందుకు ఉత్తమమైన సూరాహ్‌లు సూరహ్‌యే ఫలఖ్ మరియు సూరహ్‌యే నాస్‌లు అని ప్రవక్త గారు తెల్పినారు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 322, హదీస్ 15527)

మరల చివరి రెండు సూరాహ్‌ల ప్రాముఖ్యతను తెల్పుచూ ఒక అనుచరుడు ఇలా తెల్పినాడు. మేము ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రయాణం చేస్తున్నాము. ప్రయాణ జంతువులు తక్కువగా ఉన్నందునా వంతుల వారిగా వాటిపై ప్రయాణం చేసేవారము. ఒకసారి నాకు హుజూర్ (స) ఒంటెపై నుండి దిగివలసి వచ్చేను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నుండి వచ్చి నా భుజంపై చేయి వేసి ఖుల్ అవూజ్ బిరబ్బిల్ ఫలఖ్ పఠించమని తెల్పిరి. నేను ఈ ఖుల్ ను పఠించాను. ప్రవక్త (స) కూడ ఈ సూరహ్‌ను పూర్తిగా పఠించిరి. నేను కూడ ప్రవక్త (స) తో కలసి ఈ సూరాహ్‌ను పఠించాను. ఆ తరువాత ప్రవక్త (స) ఖుల్ అవూజ్ బిరబ్బిన్నాస్ పఠించమని తెల్పిరి. హుజూర్ (స) కూడ ఈ సూరాహ్‌ను పూర్తిగా పఠంచిరి. నేను కూడ హుజూర్ (స) తో పాటు ఈ సూరాహ్‌ను పూర్తిగా పఠించాను. ఆ తరువాత నమాజ్ చదివిన తరువాత ఈ రెండు సూరాహ్‌లను తప్పకుండా చదవమని హుజూర్ (స) నాకు సూచించిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట918, హదీస్ 21025)

హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ జహని (ర) ఇలా ఉల్లేఖించిరి. ఒక ప్రయాణంలో నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నాను. ఫజర్ సమయంలో హుజూర్ (స) అజాన్ ఇచ్చారు. అఖామత్ ఇచ్చారు. ఆ తరువాత నన్ను తమ కుడివైపు నిలబెట్టుకొని ముఅవ్వజితైన్ ను పఠించారు. ఇలా నమాజ్ ముగిసిన తరువాత నీకు ఏమనిపించింది? అని అడిగారు. (ఇది ఇంతకు ముందు హదీస్‌ను పోలి ఉన్నది.) అందుకు నేను ఓ రసూలుల్లాహ్! నేను పరిశీలన దృష్టితో చూస్తున్నాను అని సమాధానం ఇచ్చాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నిద్రించే ముందు. నిద్ర నుండి లేచిన తరువాత ఈ రెండు సూరాలను పఠించమని సెలవిచ్చిరి.

ఇది ఈ సూరాహ్‌ల ప్రాముఖ్యత. ఈ కాలంలో మన స్వీయ ఆధ్యాత్మిక ప్రగతి, షైతాన్ దాడుల నుండి రక్షణ కొరకు మరియు జమాఅత్‌కు, ఇస్లాంకు విరుద్ధముగా జరుగుచున్న కుట్రల విరుగుడుకు రక్షణ కొరకు ఈ సూరాహ్‌లను పఠించవలసిన అవసరం ఎంతైన గలదు. నేడు ఒకవైపు ఇస్లాం వ్యతిరేక శక్తులు, ఇస్లాంకు వ్యతిరేకముగా చాకచక్యముగా వ్యవహరిస్తుంటే మరోవైపు అజ్ఞాన ఉలమాలు మరియు ముసల్మాను లీడర్లు సంక్షోభస్థితిని సృష్టిస్తున్నారు. ముసల్మాను ఉలమాలు సామాన్య ముస్లింలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా రెచ్చగొట్టుచూ, షైతాన్ శక్తులకు బలం చేకూర్చే అవకాశాన్ని కల్పిస్తున్నారు. అంతేగాకా నేటి కాలంలో నాస్తికవాదం కూడ తీవ్రముగా వ్యాపిస్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సూరహ్ ఫలఖ్‌ను గూర్చి వివరిస్తూ ఒక చోట ఇలా తెల్పినారు. మీలో మసీహ్ మౌవూద్ (అ) శత్రువుల బారిన పడేవారు. ప్రజల దృష్టత్వము నుండి అంతర్, బాహ్య శత్రువుల దృష్టత్వము నుండి నేను సర్వాధికారి అయినా దైవ ఆశ్రమము కోరుచున్నాను. అనగా ప్రకాశాన్ని బహిర్గతం చేయుట అతని ఆధీనంలోనే గలదు. (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా బహిర్గతమైన ఈ కాంతి ఆధ్యాత్మికమైన కాంతి.) మసీహ్‌ను తిరస్కరించే అంధాకారపు రాత్రి నుండి నేను దైవ శరణు కోరుకుంటున్నాను.


(తోహఫ గోల్డవియా పుట 78, తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 4, పుట 762)

వీరిలో ఒకరు ఇస్లాం శత్రువులు, వీరు ఇస్లాం బోధనలను విమర్శిస్తున్నారు. మరొకరు ఇస్లాం పండితులు (ఉలమాలు) వీరు తప్పులను వీడకుండా ప్రజలను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు వ్యతిరేకముగా రెచ్చగొట్టుటలో నిమగ్నమై ఉన్నారు.

వీరిలో పాకిస్తాన్ ఉలమాలు ముందు వరసలో ఉన్నారు. కావున ఇటువంటి పరిస్థితులలో ముఖ్యముగా పాకిస్తాన్ అహ్మదియ్యులు ఈ సున్నత్‌ను ఆచరించాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. సూరహ్‌యే ఫలఖ్‌లో **వమిన్ షర్రి ఘాసికిన్ ఇజా వకబ్** అని ఉంది అనగా, అంధాకార రాత్రి యొక్క ఉపద్రవము నుండి రక్షణకు చెందిన దుఆ గలదు. ఘాసిక్ అనగా రాత్రి, **వకబ్** అనగా అంధాకారము, సంక్షోభం వ్యాపించుట. ఈ అంధాకరము మసీహ్‌ను తిరస్కరించుట వలనే కల్గునది. కావున అట్టి అంధాకార రాత్రి యొక్క ఉపద్రవము నుండి రక్షణ ఆర్జించబడింది. ముసల్మానుల పరిస్థితి ఎంతో విచారకరము. అల్లాహ్ తాలా వారికి ఒక దుఆను నేర్పినాడు. మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకాశం తరువాత రాత్రి, చీకటి, అంధాకరపు ఉపద్రవము నుండి రక్షణకై ఈ దుఆలను నిత్యం చేయాలని ఆజ్ఞాపించడమైనది. ఈ దుఆలు దైవ ఏకత్వంపై స్థిరముగా ఉండుటకు, చీకటి అంధాకారపు సంక్షోభాల నుండి రక్షణనిస్తాయి అని తెల్పినారు. కాని ముసల్మానులు దీన్ని లక్ష్య పెట్టలేదు. ముసల్మానులు ఎక్కువగా ఈ సంక్షోభాల్లో మునుగుతున్నారు. అందువల్ల నేడు ప్రపంచములో ముస్లిమేతరులకు ఇస్లాంను విమర్శించే అవకాశం లభిస్తుంది. ముసల్మానులను ఈ పరిస్థితి నుండి మరియు ఈ అంధాకార చీకటి నుండి మనము కూడ రక్షించబడుటకై ఈ సూరాహ్‌లను శ్రద్ధగా చదువవలెనని సూచించడం జరిగింది. **వమిన్ షర్రి నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్** నుండి కూడ మనము అల్లాహ్ తాలా శరణు కోరుకోవాలి. అంతేగాకా నఫ్ఫాసాతి ముఠాల ఉపద్రవం నుండి రక్షణకై అల్లాహ్ తాలా నుండి రక్షణను ఆర్జించాలి. ఇస్లాం, అహ్మదియ్యత్‌కు వ్యతిరేకముగా ఒక ప్రణాళిక బద్ధముగా ప్రజల హృదయాలలో ఈర్ష్యా,

**(13వ పేజిలో చదువుము)**






# జుమా ప్రసంగము

ఈ రోజులలో జమాఅత్‌లు ముస్లేహ్ మౌవూద్ మహోత్సవము గూర్చి సభలు నిర్వహించుచున్నవి. అల్లాహ్ తాలా సందేశమునందుకొని ఒక కుమారుని జన్మ గురించి 20 ఫిబ్రవరి తేదిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటించిరి. దీని గురించి ఒక కర పత్రమును కూడ ప్రచురించిరి. అందులో అనేక విశిష్టతలను గూర్చి పేర్కొనిరి. ఈ కర పత్రము ఫిబ్రవరి 20, 1886 తేదిన ముద్రించబడెను. నేను తెల్పినట్లు ఈ రోజును పురస్కరించుకొని అవకాశము ఉన్న ప్రతి చోట 20 ఫిబ్రవరి తేదిన ముస్లేహ్ మౌవూద్ మహోత్సవము జరుపుకుంటారు. అవకాశము లేనిచోట తదుపరి తేదిలలో జరుపుకుంటారు.

నేను అల్లాహ్ తాలా ఆదేశము మేరకు ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామమును భూమి అంచుల వరకు అందించవలసిన వాగ్దాత కుమారుడను నేనేనని అల్లాహ్ తాలా సూచించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ భవిష్యవాణి సత్యమును అల్లాహ్ తాలా ఇతరుల నుండి బహిర్గతపరచెను. ఒక గౌరవనీయ అహ్మదీయేతర విద్యావంతులు మౌల్వీ సమీవుల్లాహ్ ఖాన్ ఫారుఖీ గారు పాకిస్తాన్ ఏర్పాటు కాక ముందు సత్య ప్రకటన పేరుతో ఒక కర పత్రమును విడుదల చేసెను.

ఆ కాలంలో జమాఅత్ పరిస్థితులు, ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా నేడు జమాఅత్ వద్ద ఉన్న సౌకర్యాలు ఉండేవి కావు. కాని అప్పటి పరిస్థితుల దృష్ట్యా చాలా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అట్టి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముల వలన 50కుపై బడిన దేశాలలో అహ్మదియ్యా జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. అన్ని ఖండాలలో జమాఅత్ వ్యాపించింది. ఇది హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) భవిష్యవాణి ప్రకారం ఇస్లాం వ్యాపించింది. ఇది కూడ కేవలం వారి సాహసోపేతమైన నిర్ణయాల ప్రతిఫలమే.

జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొనుటకు ఒక మేధావి వచ్చెను. అతడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు మరియు వారి అనుచరులను గూర్చి తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి. నేను క్షుణ్ణముగా పరిశీలించిన మరొక విషయమేమనగా, వర్గము మొత్తం, సమూహము అంతయు, సమాజమంతయు కేవలం ఆ పరిశుద్ధ ఖలీఫా యొక్క చిన్న వేలు సంజ్ఞలతో నడుస్తున్నది. హజ్రత్ ఇమాం జమాఅత్‌ను గూర్చి గల మా అభిప్రాయమేమనగా వీరికి కలం శక్తి గలదు, ఉపన్యాస మెళికలు కూడ వచ్చును. ఒక వర్గానికి మార్గదర్శనం చేయుటలో అతి గొప్ప నాయకుడు.

మనం మన ఆత్మ పరిశీలన కూడ చేసుకోవలెను. అహ్మదియ్యత్ అభివృద్ధి కొరకు దృఢ సంకల్పంతో తమ ప్రతిభను, సామర్థ్యములను జమాఅత్ ప్రతి సభ్యుడు వినియోగించవలసిన అవసరం ఎంతైన గలదు. మనమిలా చేసినచో అహ్మదియ్యత్ అభివృద్ధిని మనము గతము కంటే ఎక్కువ పూర్తి అయినట్లు చూడగలము. అల్లాహ్ తాలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాకా !. (ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 23 ఫిబ్రవరి 2018 ( 23 తబ్లీఘ్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

ఈ రోజులలో జమాఅత్‌లు ముస్లేహ్ మౌవూద్ మహోత్సవము గూర్చి సభలు నిర్వహించుచున్నవి. అల్లాహ్ తాలా సందేశమునందుకొని ఒక కుమారుని జన్మ గురించి 20 ఫిబ్రవరి తేదిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటించిరి. దీని గురించి ఒక కర పత్రమును కూడ ప్రచురించిరి. అందులో అనేక విశిష్టతలను గూర్చి పేర్కొనిరి. ఈ కర పత్రము ఫిబ్రవరి 20, 1886 తేదిన ముద్రించబడెను. నేను తెల్పినట్లు ఈ రోజును పురస్కరించుకొని అవకాశము ఉన్న ప్రతి చోట 20 ఫిబ్రవరి తేదిన ముస్లేహ్ మౌవూద్ మహోత్సవము జరుపుకుంటారు. అవకాశము లేనిచోట తదుపరి తేదిలలో జరుపుకుంటారు.

హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని జన్మించినందున కాకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక గొప్ప భవిష్యవాణి పూర్తి అయినందున ముస్లేహ్ మౌవూద్ మహోత్సవమును జరుపుకోవడం, సభలు నిర్వహించడం జరుగుతుంది. ముస్లేహ్ మౌవూద్ మహోత్సవమును జరుపుకున్నప్పుడు ఇతర ఖలీఫాల రోజులను ఎందుకు జరుపుకోవడం లేదని కొందరు అడుగుచున్నారు. కనుక ఈ రోజు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) పుట్టిన రోజు కాదని నేను ఈ వివరణ ఇచ్చినాను. వారు 12 జనవరి 1889 తేదిన జన్మించిరి.

ఈ కొద్ది పాటి వివరణ తరువాత నేడు నేను ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి గురించి కొన్ని విషయాలను తెలుపుతాను. అన్నిటి కంటే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పదములలోనే ఈ భవిష్యవాణిని ప్రవేశ పెట్టుతాను. ఈ భవిష్యవాణి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) గురించేనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలతో తెలియును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) అభిప్రాయము కూడ ఇటులనే ఉండెను. ఈ భవిష్యవాణి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) గురించేనని మరి కొందరు మహానుభావులు కూడ అభిప్రాయపడిరి. దీనికి సంబంధించిన వివిధ ప్రత్యేకతలు ఉండెను. లక్షణములుండెను. ఈ లక్షణములు ఈ విధముగా పూర్తి అయినవి. జమాఅత్ సభ్యులు, జమాఅతేతరులు ప్రస్తావించిరి, భావించిరి. దీని గురించి కొన్ని ఉదాహరణలను నేను వివరింతును.

అన్నిటి కన్న ముందు నేను భవిష్యవాణి పదాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదాలలో వినిపించెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

ఈ అంశంకు సంబంధించిన భవిష్యవాణి నేడు ఫిబ్రవరి 20, 1886 ఇస్లామీయ తేది ప్రకారం 15 జమాది ఉల్ అవ్వల్, సమయము సందర్భమును అనుసరించి సంక్షిప్తమైన పదాలలో భవిష్యవాణిని పేర్కొనడం జరుగుతుంది. పూర్తి వివరణ తదుపరి సంచికలో లిఖించబడును. ఇన్షా అల్లాహ్. అనగా తరువాత కాలంలో. వారిట్లు తెల్పిరి:

" సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُهٗ وَعَزَّ اِسْمُهٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు

బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్ధుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూసే వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును.

مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ۔ مَظْهَرُ الْحَقِّ وَالْعُلَاءِ كَاَنَّ اللهَ نَزَلَ مِنَ السَّمَاءِ

అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. (وَكَانَ اَمْرًا مَّقْضِيًّا) అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును.

**(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 647)**

ముస్లేహ్ మౌవూద్‌ను గూర్చిన భవిష్యవాణి పదాలు ఇవి. మరల హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ ఖలీఫతుల్ మసీహుస్సానిని గూర్చి ఈ భవిష్యవాణిని ఆధారం చేసుకొని మరల ఇట్లు తెల్పిరి:

నా మొదటి కుమారుడు మరణించినప్పుడు బుద్ధిలేని మౌల్వీలు, వారి మిత్రులు, క్రైస్తవులు, హిందువులు అతని మరణము పట్ల అమితానందము వ్యక్తపర్చిరి. ఫిబ్రవరి 20, 1886 తేది నాటి భవిష్యవాణిలో కొందరు కుమారులు మరణింతురని చెప్పబడెనని పదే పదే వారికి తెలుపడమైనది. కనుక బాల్యములో ఒక బాలుడు తప్పక మరణించవలసి ఉండెను. అయినను వారు నిందారోపణను వీడలేదు. అప్పుడు అల్లాహ్ తాలా నాకు మరొక కుమారుని శుభవార్త నిచ్చెను. నా ఆకుపచ్చ రంగు కరపత్రములోని 7వ పుటలో ఆ రెండవ కుమారుని పుట్టుక శుభవార్త గలదు. రెండవ బషీర్ ప్రసాదించబడును. అతని రెండవ నామము మహమూద్ అని పెట్టబడును. అప్పటి వరకు అనగా సెప్టంబర్ 1, 1888 వరకు అతడు జన్మించలేదు. కాని అల్లాహ్ తాలా వాగ్దానము ప్రకారము అతడు నిర్ణీత గడువులోపు తప్పక జన్మించును. భూమ్యాకాశములు అతలాకుతలం కావచ్చును, కాని అతని వాగ్దానములు దాటవు. మరల ఇట్లనిరి. ఈ ఆకుపచ్చ ప్రకటణలోని 7వ పుట వ్యాఖ్యాలను అనుసరించి జనవరి 1889న ఒక కుమారుడు జన్మించెను అతనికి మహమూద్ అని నామకరణం చేయడమైనది. అల్లాహ్ తాలా కృపానుసారం ఆ కుమారుడు నేటి వరకు జీవించే ఉన్నాడు. అతనికి నేడు 17 సంవత్సరాలు.

(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 373-374)

నేను ముందు తెల్పినది ప్రారంభపు రచనలలో నుండి సేకరించినది. ఆ తరువాత మరల వారు (అ) హఖీఖతుల్ వహీలో కూడ వ్రాసిరి. విషయంను గూర్చి తెల్పు హజ్రత్ మసీహ్ మౌవూద్ ఆధారములు అధికముగా గలవు. కాని నేను ఇతర ఆధారాలకు బదులుగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) దృష్టిలో వారికి ఎలాంటి స్థానము, స్థాయి ఉండేదో తెల్పు ఒక కథనంను మీ ముందు ప్రస్తావించెదను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) మరణం కన్న ఆరు నెలలు ముందు యస్సర్నల్ ఖుర్ఆన్ బాలశిక్ష రచయిత హజ్రత్ పీర్ మన్జూర్ ముహమ్మద్ గారు హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం కరపత్రములను నేడు చదవగా వాగ్దాత కుమారులు మియాఁ గారేనని అనగా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ అని నాకర్థమైనదని వారితో తమ అభిప్రాయమును వెల్లడించిరి. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) ఇట్లనిరి: మాకు ఇంతకు ముందే ఈ విషయం తెలుసు. మేము మియా గారితో ఎంత మర్యాదగా వ్యవహరిస్తామో, వారిని ఎంతగా గౌరవిస్తామో మీరు చూడరా?. ఆ పీర్ గారు ఈ పదాలనే వ్రాసి ధృవీకరించాలని కాగితము అందించిరి. దానిపై హజ్రత్ ఖలీపతుల్ మసీహ్ అవ్వల్ ఇట్లు వ్రాసిరి. ఈ పదాలను నేను సోదరులైన పీర్ మన్జూర్ ముహమ్మద్ గారితో అన్నాను. అనంతరం సంతకం చేసిరి. ఇది సెప్టెంబర్ 10, 1913 తేది నాటిది.

వారిట్లనిరి. మరుసటి రోజు అనగా సెప్టెంబర్ 11, 1913 తేదీన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారు ఇంట్లో మంచముపై పడుకొని ఉండిరి. నేను కాళ్ళు నొక్కడం మొదలు పెట్టినాను. కొంత సమయం వరకు వారు ఏమి మాట్లాడలేకుండిరి. ఆ తరువాత వారు అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ స్వయముగా ఇట్లనిరి. ఇప్పుడే ఈ అంశంను అనగా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ గురించే ఈ భవిష్యవాణి గలదను విషయమును ప్రచురించకండి. వ్యతిరేకత ఎదురైనప్పుడు దానిని ప్రచురించగలరు.

(వాగ్దాత కుమారుడు, పుట 27, ఖాలిద్ మాస పత్రిక, సయ్యిద్నా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) సంచిక, జూన్-జులై 2008, పుట 75-76)

మరొక మహానుభావులు గౌ॥ గులాం హుసేన్ నెంబర్దార్ వీధి సియాల్కొట్ నగరము గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని తానే ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించుకున్న తరువాత ఇట్లు వ్రాసిరి. నా ప్రియమైన నాయకులు, మార్గదర్శకులు అయినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్!. జనవరి 30వ తేది నాటి అల్‌ఫజల్ పత్రికను చదివి నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుచునన్నాను. నా దివ్య స్వప్నమును కూడ అల్లాహ్ తాలా పూర్తి చేశాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ జీవితంలోనే అల్ ఫజల్ కార్యాలయములో కీ॥శే॥ షాదీఖాన్ సియాల్కొట్ గారి సమక్షంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ తరువాత మీరు ఖలీఫా అవుతారు, సఫలీకృతులవుతారు, మీకు దివ్యవాణి అందుననిహుజూర్ గారికి శుభాకాంక్షలు ఇచ్చిన విషయము మీకు గుర్తుండే ఉండవచ్చును. ఈ దివ్యవాణి అందునని నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్‌కు వినిపించగా హుజూర్ చాలా ఆనందము వ్యక్తపరిచి ధృవీకరించిరి కూడ. అందుకే వారికి విరుద్దముగా తీవ్ర వ్యతిరేకత మొదలైనదని కూడ అనిరి. కీ॥శే॥ సయ్యద్ హామిద్ షాహ్ గారికి కూడ ఈ స్వప్నము వినిపించితిని. అల్ హంద్‌లిల్లాహ్ హుజూర్ స్వయముగా ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ స్వయముగా ఈప్రకటణ 1944 సం॥లో చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారి జీవితములోనే మీరు ఖలీఫతుల్లాహ్, ముస్లేహ్ మౌవూద్ అని నాకు నమ్మకము కలిగెను.

(అల్ ఫజల్ ఖాదియాన్ సంచిక 32, సంఖ్య 44, ఫిబ్రవరి 20, 1944. పుట 19)

అదే విధముగా మరో మహనుభావులు గౌ॥ సూఫి ముతీవుర్రహ్మాన్ బంగాలీ గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ పేరున ఒక ఉత్తరములో ఇట్లు వ్రాసిరి. నేను స్వప్నములో ఇట్లు చూచితిని. పండుగ వాతవరణము నెలకొన్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక అతి పెద్ద ఎత్తైన ప్రదేశములో నిలబడి తెల్ల చొక్కా ధరించి ఖుత్బా ప్రసంగించుచున్నారు. ఖుత్బా ముగిసిన

తరువాత కరచాలనం చేయుటకు నేను ముందుకు అడుగు వేయగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బదులు హుజూరే అన్వర్ అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని ఉన్నారు. ఈ స్వప్నమును నేను కేప్టన్ డా॥ బద్రుద్దీన్ గారికి, నా సోదరులైన గౌ॥ మౌల్వీ జిల్లుర్రహ్మాన్ ముబల్లిఘ్ బంగాల్ గారికి తెలిపితిని. హజ్రత్ అమీరుల్ మోమినీన్ గురించి మసీహ్ మౌవూద్ భవిష్యవాణిలో అతడు అందములో నీ పోలికలు కల్గి ఉండునను విషయము నీకు చూపబడినదని మౌల్వీ జిల్లుర్రహ్మాన్ గారనిరి.

(అల్ ఫజల్ ఖాదియాన్ సంచిక 32, సంఖ్య 199, ఆగస్టు 25, 1944. పుట 2)

మరల హజ్రత్ షేక్ ఇస్మాయిల్ సర్సావీ గారిట్లు తెల్పిరి. భవిష్యవాణిలో ప్రస్తావించబడిన బాలుడు మియాం మహమూద్‌యే నని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నట్లు మేము చాలా సార్లు విన్నాము. వారింకా ఇట్లు అన్నట్లు కూడ మేము విన్నాము. మియాం మహమూద్‌లో ఎంత ధార్మిక ఉద్రేకము ఉన్నదనగా కొన్ని సార్లు నేను అతని కొరకు దుఆ చేస్తాను.

(అల్ హకం, డిసంబర్ 28, 1939, ఖాలిద్ మాస పత్రిక హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) సంచిక, జూన్, జులై 2008పుట 38)

అల్లాహ్ తాలా చెప్పనంత వరకు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు తానే ముస్లేహ్ మౌవూద్‌నని ప్రకటించుకోలేదు. ప్రకటించాలని స్పష్టమైన అనుమతి లభించినప్పుడే ప్రకటించిరి. అప్పుడు వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించిన అనేక లక్షణాలు పూర్తి అయినందున జమాఅత్ సభ్యులు చాలా మంది ఈ భవిష్యవాణి నా గురించేనని ఎల్లప్పుడు అనేవారు. ఇలా ప్రకటించాలని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించనంత వరకు నేను ప్రకటించనని అనేవాడిని. నా నోట ఈ ప్రకటనను వినే రోజు రానే వచ్చింది.

(అల్ ఫజల్ ఖాదియాన్, సంపుటి 14, సంచిక 49, సంఖ్య 40,తేది ఫిబ్రవరి 19, 1960, పుట 7)

ప్రకటన చేసేటప్పుడుహుశ్యార్‌పూర్ సభలో వారిట్లు ప్రకటించిరి.

నేను అల్లాహ్ తాలా ఆదేశము మేరకు ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామమును భూమి అంచుల వరకు అందించవలసిన వాగ్దాత కుమారుడను నేనేనని అల్లాహ్ తాలా సూచించెను.

(అల్ ఫజల్ ఖాదియాన్, సంపుటి 12, సంచిక 47, సంఖ్య 13 తేది జనవరి 15, 1958, పుట 4)

లాహోర్ సభలో వారిట్లనిరి. ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రమాణము చేసి చెప్పుచున్నాను. అతని పేరున అసత్య ప్రమాణము చేయుట అబద్ధీకుల పని. అతని పేరున అసత్యమాడు వ్యక్తి అతని శిక్ష నుండి తప్పించుకోలేదు. అల్లాహ్ తాలా ఈ నగరము లాహోర్‌లోని 13వ నెంబర్ టెంపుల్ రోడ్ షేక్ బషీర్ అహ్మద్ అడ్వకేట్ గారి గృహములో ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి నా గురించేనని నాకు తెలిపెను. ప్రపంచ నలు మూలల వరకు ఇస్లాం ప్రచారంను చేరవేయుటకు, ప్రపంచములో దైవ ఏకత్వము స్థాపితమగుటకు కారణమగు ముస్లేహ్ మౌవూద్ అలైహిస్సలాం నేనేనని నాకు వార్త అందించెను.

(అల్ ఫజల్ ఖాదియాన్, సంపుటి 12, సంచిక 47, సంఖ్య 13 తేది జనవరి 15, 1958, పుట 4)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సుమారు 50 కంటే ఎక్కువ సంకేతములను ప్రస్తావించిరి. వారి ప్రత్యేకతలను ఏ విధముగా జమాఅత్ సభ్యులు, ఇతరులు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్‌లో చేసినారో నేనిప్పుడు ప్రస్తావించెదను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరణ సమయంలో హజ్రత్ సయ్యద్ అబుల్ ఫర్‌ష్ అల్ హసనీ దమిష్క్ గారిట్లు తెల్పిరి.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ కలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అనుహు మృతి మాకు తీవ్ర బాధను, దు:ఖమును కలిగించెను. ప్రతి అహ్మదీయునికి బాధను కల్గించెను. దమిష్క్ జమాఅత్‌నకు కూడ ప్రత్యేకముగా బాధ కల్గింది. ఎందుకనగా దమిష్క్ జమాఅత్‌ను హుజూర్ రజియల్లాహు అనుహు నేరుగా స్థాపించిరి. దానిని వారు తమ స్వహస్తాలతో నాటిరి. వారి ప్రత్యేక శ్రద్ధ, ఆధ్యాత్మికత పుష్కలముగా లభించెను. వారిని గూర్చి అల్లాహ్ తాలా సత్యమునే పలికెను. వారి ద్వారా అనేక జాతులు శుభములు పొందును. మేము వారి (ర) దుఆల ప్రతిఫలముగా, వారి ప్రత్యేక శ్రద్ధ వలన దేవుని అనుగ్రహమును పొందినాము. మరల ఇలా వ్రాసిరి. నాకు చాలా బాగా గుర్తున్న విషయమేమనగా, నేను ఎప్పుడైన హుజూర్ గారి సన్నిధిలో దుఆ చేయమని వ్రాసినచో ఆ దుఆ స్వీకరింపు చిహ్నాములను బాహ్యాముగా, అంతర్గతముగా ఎంతో స్పష్టముగా పొందినాను. మరియు దేవుని ఈ వాణి అనగా "వెలుగు అవతరించును వెలుగు. దానిని అల్లాహ్ తాలా తన పవిత్రమైన పరిమళంతో మమేకం చేయును" వారి హక్కులో నిజమై నిలిచినది.

(అల్ ఫజల్, ఖాదియాన్, సంపుటి 20, సంచిక 55, సంఖ్య 10 తేది జనవరి 12, 1966, పుట5)

జులై 27, 1944వ సం॥నాటి అల్ ఫజల్‌లో గౌ॥ ముహమ్మద్ మోహైల్ గారి ఒక స్వప్నమునుగూర్చి ఈ విధముగా వ్రాయబడింది. ముహమ్మద్ మోహైల్ అహ్మది గారు కమాల్ డేరా నుండి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని సన్నిదికి తమ అహ్మదియేతర మిత్రుడు ముహమ్మద్ అక్రం గారి స్వప్నంను ఈ విధముగా వ్రాసి పంపెను. అతడు నేటి వరకు అహ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. హుజూర్ 1936వ సం॥ నవాబ్‌షా పట్టణమునకు వచ్చినప్పుడు ఒక రాత్రి ముందు నేను ఒక స్వప్నంను చూశాను. అందులో ఒక వ్యక్తి నవాబ్‌షా చక్రాల్ గోల్ ప్రాంతపు వీధి స్టేషన్ నుండి పశ్చిమదిశగా సింహంపై సవారి చేస్తూ వస్తున్నాడు. అతడు నా సమీపంనకు రాగా అతని శరీరంపై పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు నాకు కనిపించాయి. ఇతడు ఎవరు? అని నేను అక్కడి వారిని అడిగాను. వారు ఇతడు మిర్జా మహమూద్ అహ్మద్ ఖాదియాని అని సమాధానం ఇచ్చిరి. ఇతడు ఎలాంటి వాడు ? అని నేను మరల ప్రశ్నించితిని. అందుకు వారు ఇతడు ప్రపంచములోనే అందరి కన్న గొప్ప దైవసన్నిహితుడని సమాధానం ఇచ్చిరి.

(అల్ ఫజల్, ఖాదియాన్, సంపుటి 32, సంఖ్య 174 తేది జులై 27 1944, పుట4)

హజ్రత్ మసీహ్ హౌవూద్ భవిష్యవాణి సత్యమును అల్లాహ్ తాలా ఇతరుల నుండి బహిర్గతపరచెను. ఒక గౌరవనీయ అహ్మదీయేతర విద్యావంతులు మౌల్వీ సమీవుల్లాహ్ ఖాన్ ఫారుఖీ గారు పాకిస్తాన్ ఏర్పాటు కాక ముందు సత్య ప్రకటన పేరుతో ఒక కర పత్రమును విడుదల చేసెను. అందులో వారిట్లు వ్రాసిరి.

"వారికి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఇట్లు సమాచారమందెను. నీ జమాఅత్ కొరకు నీ సంతానం నుండే ఒక వ్యక్తిని నిలుపుదును. అతన్ని ప్రత్యేకముగా నా సామీప్యము, దివ్యవాణితో సత్కరింతును. అతని ద్వారా సత్యము అభివృద్ధి చెందును. అనేకులు సత్యమును స్వీకరింతురు. ఈ భవిష్యవాణి పదే పదే చదువుము. ఇది పూర్తి అయినదా? కాలేదా?. విశ్వాసంతో చెప్పండి. ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు ప్రస్థుత ఖలీఫా ఇంకా బాలునిగానే ఉండిరి. వారిని ఖలీఫాగా నియమించాలని మిర్జా గారు కూడ ఎలాంటి వీలునామ వ్రాసి ఇవ్వలేదు. ప్రజలే ఖలీఫాను ఎన్నుకోవాలని సూచించిరి. అప్పుడు అధికులు హకీమ్ నూరొద్దిన్ గారిని ఖలీఫాగా ఎన్నుకొనిరి. వ్యతిరేకులు భవిష్యవాణి పట్ల ఎగతాళి చేసిరి. కుమారుడు ఖలీఫా అగునని చెప్పినా కుమారుడు ఖలీఫా కాలేదు. కాని హకీమ్ గారు మృతి చెందిన తరువాత మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ గారు ఖలీఫా గా ఎన్నుకోబడిరి. వారి కాలంలో అహ్మదియ్యత్ ఆశ్చర్యకరముగా అభివృద్ధి చెందినదని అనుటలో ఎలాంటి సందేహం లేదు. కనుక ఈ భవిష్యవాణి అన్ని విధాలా పూర్తి అయినదని స్పష్టమైనది.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 286-287ప్రచురణ ఖాదియాన్ 2007)

భారతదేశ ముస్లిమేతర సిక్ జర్నలిస్ట్ 'రంగీన్ అమృతసర్" పత్రిక సంపాదకులు అర్జున్ సింగ్ ఇట్లు ఒప్పుకొనిరి. మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ గారు అనగా ప్రస్థుత ఖలీఫా ఇంకా బాలునిగానే ఉన్నసమయంలో మిర్జా గారు 1901 సం॥లో ఇట్లు భవిష్యవాణి చేసిరి.

నీకొక కుమారుడు పుట్టునని శుభవార్త నందించెను. - ఒక రోజు నా ప్రియునిగా మారును.

ఆ చంద్రుని నుండి చీకటి దూరం చేయుదును. -ఒక ప్రపంచమునే త్రిప్పెనని చూపింతును.

శుభవార్త కాదు హృదయ ఆహారమందిచెను.- నాశత్రువులను కించపరచిన అల్లాహ్ పవిత్రుడు.

నిస్సందేహముగా భవిష్యవాణి ఆశ్చర్యమును కలిగించినది. 1901 సం॥లో మిర్జా బషీరుద్దీన్ మహమూద్ గారు అంతగా పెద్ద పండితులు కారు, గొప్ప విద్యావంతులు అంతకన్న కారు. వారి రాజకీయ విశిష్టత కూడ బహిర్గతము కాలేదు. అప్పుడు నీ కుమారుడు అట్లుండును, ఇట్లుండుననుట తప్పక ఏదో ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనం. మిర్జాగారు ఒక సంస్థను స్థాపించినందున నా తరువాత నా కుమారుడు నా పీఠాధిపతి అగునని మిర్జాగారికి ఆలోచన కలిగి ఉండవచ్చునని అనవచ్చును. కాని ఈ ఆలోచన కూడ తప్పే. ఎందుకనగా ఖలీఫా నా కుటుంబము లేదా నా సంతానము నుండే కావాలని మిర్జాగారు ఖిలాఫత్‌కు ఎలాంటి షరతు పెట్టలేదు. మొదటి ఖలీఫాకు మిర్జా గారి కుటుంబముతో ఎలాంటి సంబంధము లేకుండెను. మౌల్వీ హకీమ్ నూరొద్దీన్ తరువాత మరో వ్యక్తి ఖలీఫా అయ్యే అవకాశముండెను. అప్పుడు కూడ మౌల్వీ ముహమ్మద్ అలి అమీర్ జమాఅత్ లాహౌర్ గారు కూడ ఖిలాఫత్‌నకు అభ్యర్థిగా ఉండిరి. కాని అధికులు మిర్జా బషీరుద్దీన్ గారికి ప్రాధాన్యతనిచ్చిరి. ఈ విధముగా వారు ఖలీఫాగా ఎన్నుకోబడిరి. పెద్ద మిర్జా గారిలో ఏదేని ఆధ్యాత్మిక శక్తి లేనిచో నాకు ఇటువంటి లక్షణములు గల ఒక కుమారుడు జన్మించునని వారికెలా తెలిసిందనే ప్రశ్న ఉత్పన్నమగును. మిర్జా గారు పై ప్రకటన చేసినప్పుడు వారికి ముగ్గురు కుమారులుండిరి. ఆ ముగ్గురి కొరకు వారు దుఆలు చేసేవారు. కాని భవిష్యవాణి ఒక్కరి గురించే ఉండెను. ఈ భవిష్యవాణి పూర్తిగా అటులనే పూర్తి అయినట్లు మనము చూస్తున్నాము. అతడు ప్రపంచములో ఒక మార్పుకు నాంది పలికెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 286-287ప్రచురణ ఖాదియాన్ 2007)

ఆ కాలంలో జమాఅత్ పరిస్థితులు, ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా నేడు జమాఅత్ వద్ద ఉన్న సౌకర్యాలు ఉండేవి కావు. కాని అప్పటి పరిస్థితుల దృష్ట్యా చాలా సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అట్టి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముల వలన 50కుపై బడిన దేశాలలో అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. అన్ని ఖండాలలో జమాఅత్ వ్యాపించింది. ఇది హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) భవిష్యవాణి ప్రకారం ఇస్లాం వ్యాపించింది. ఇది కూడ కేవలం వారి సాహసోపేతమైన నిర్ణయాల ప్రతిఫలమే.

ఇస్లాం ధర్మ గొప్పదనము, దైవ గ్రంథ అద్భుతములను ప్రజలకు స్పష్టము చేయుట ఆ వాగ్దత్త కుమారుని లక్ష్యము. భారత్, పాక్ ఉపఖండములో ప్రఖ్యాత ముస్లిం నాయకుడు కవి మౌల్వీ జఫర్ అలీ జమీన్దార్ సంపాదకులు ఈ విధముగా స్పష్టమైన పదములలో అంగీకరించుచు తమ ప్రజలతో ఇట్లనిరి. జాగ్రతగా వినుము. ప్రళయ దినము వరకు మీరు మీ అనుచరులు మిర్జా మహమూద్‌తో పోటి పడలేరు. మిర్జా మహూద్ వద్ద ఖుర్‌ఆన్ ఉన్నది. ఖుర్‌ఆన్ జ్ఞానము గలదు. మీ వద్ద ఏమున్నది. మీరుస్వప్నములో కూడ ఖుర్‌ఆన్ చదవలేదు. ఒక సంజ్ఞతోనే సర్వమును త్యాగము చేయుటకు సిద్ధముగా ఉన్న జమాఅత్ మిర్జా మహమూద్ గారి వద్ద నున్నది. వివిధ విద్యల నిపుణులైన ముబల్లిఘ్‌లు మిర్జా మహమూద్ దగ్గర ఉన్నారు. ప్రపంచములోని ప్రతి దేశములో అతడు పతాకమును ఎగరవేసెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 288ప్రచురణ ఖాదియాన్ 2007)

వాగ్దత్త కుమారుడు సహసోపేతుడగునని దేవుని వాగ్దానం గలదు. అంతేగాకా అతడు అంతర్గత, బహిర్గత విద్యలలో ఆరితేరునని గలదు. ఈ విషయంను గూర్చి భారతదేశంలో పేరుగాంచిన సూఫి ఖ్వాజ హసన్ నిజామి దిల్లి గారు వారి (ర) కలము యొక్క శక్తిని గూర్చి తెల్పుచు ఇట్లు వ్రాసిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ అధికముగా అనారోగ్యమునకు గురి అయ్యేవారు. కాని వారి ఏ అనారోగ్యముకూడ వారి కార్యదీక్షతలో ఎలాంటి ఆటంకమును కల్పించలేదు. వారు వ్యతిరేకతలతో కూడిన తూఫాన్‌లలో కూడ ఎంతో ప్రశాంతముగా తమ పనిని పూర్తిచేసి తన మొఘల్ వంశ లక్షణమును నిరూపించిరి. మొఘల్ వంశంలో కార్యదీక్షతలో ఒక ప్రత్యేక పట్టును కల్గి ఉన్నది. రాజకీయ పరిజ్ఞానంతో పాటు, ధార్మిక, విజ్ఞాన, వివేకంను కూడ కల్గి ఉంటారు. అంతేగాకా పోరాట విద్యలో నేర్పును కల్గి ఉంటారు. అనగా మేథోపరంగా, కలము పరంగా నైపుణ్యం గలవారు. అదే విధముగా అతడు ఖైదీల విడుదలకు కారకుడగునని వాగ్దత్త కుమారుని గూర్చి దేవుని వాగ్దానం గలదు. ఈ భవిష్యవాణి కూడ అనేక రకాలుగా పూర్తి అయినది. ఏంత వైభవముగా పూర్తి అయినదనగా మానవుని మేథస్సు కూడ కంపనం చెందునంత స్థాయిలో పూర్తి అయినది. కాశ్మీర్ స్వతంత్ర ఉద్యమము ఇందుకు ఒక ఉదాహరణ. ఎందుకనగా ఈ ఉద్యమమును విజయవంతం చేయవలసిన బాధ్యత ఆల్ ఇండియా కశ్మీర్ కమిటికి గలదు. ఈ ప్రముఖ కమిటి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఉద్యమకర్త మరియు భారత, పాకిస్తాన్‌కు చెందిన పెద్దపెద్ద ముస్లిం నాయకులు ఉదా॥ సర్ జుల్ఫీఖార్ అలి ఖాన్, డాక్టర్ సర్ ముహమ్మద్ ఎక్బాల్, ఖ్వాజా హసన్ నిజామి దిల్లి, సయ్యద్ హబీబ్ సయాసత్ ఎడిటర్ గార్ల సహకారంతో జులై 25, 1931 నాడు షిమ్లాలో ఏర్పాటు చేయడమైనది. ఈ ఉద్యమ నాయకత్వంను స్వయముగా వారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర)కు అప్పగించిరి. వారి నాయకత్వం వలన కొన్ని వందల సంవత్సరాలుగా బానిస జీవితమును జీవిస్తున్న కశ్మీర్ ముస్లింల ప్రాథమిక హక్కులను వారికి కల్పించడం జరిగింది. అంతేగాకా అతి తక్కువ సమయంలోనే వారు స్వతంత్రపు శ్వాసను పీల్చుకోసాగిరి. వారి రాజకీయ, సామాజిక హక్కులు కూడ వారికి లభించాయి. ఆ ప్రాంతములో మొదటి సారిగా అసెంబ్లీని ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాకా ఉపన్యాసించు, అభిప్రాయములను వ్యక్తపర్చు స్వాతంత్రముతో పాటు సాధ్యమైనంత వరకు వారికి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించు హక్కు కూడ లభించింది. ఫలితముగా ముస్లిం ప్రెస్ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ వైభవోపేతమైన కార్యక్రమాలను కొనియాడింది. అంతేగాకా వారిని ప్రశంసిస్తూ " ఏ కాలంలో కశ్మీర్ పరిస్థితులు క్లిష్టంగా ఉండెనో, ఆ కాలంలో ప్రజలు తమ వర్గబేధాలను వీడి మిర్జా గారిని తమ నాయకునిగా ఎన్నుకొనిరి. వారు ఉద్యమ స్ఫూర్తిని దృష్టియందుంచుకొని ఒక ఉత్తమ నాయకున్ని ఎన్నుకున్నారు. ఒకవేళ ఆ సమయంలో వర్గబేధాలను ప్రక్కకు పెట్టి మిర్జా గారిని ఎన్నుకోనట్లైతే ఉద్యమము ఎప్పుడో నీరుగారి పోయేది. ఫలితముగా సమాజానికి చాలా పెద్ద నష్టం వాటిల్లేది" అని ప్రచురించిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 289 ప్రచురణ ఖాదియాన్ 2007)

మౌలాన ముహమ్మద్ అలి జౌహర్ గారు వీరు పెద్ద రాజకీయ వేత్త మరియు విద్యావేత్త కూడ, వీరు తమ పత్రిక "హమ్‌దర్ద్" లో తేది సెప్టెంబర్ 26, 1927న ఈ విధముగా వ్రాసిరి. గౌ॥ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ మరియు వారి పటిష్ట జమాఅత్‌ను గూర్చి నా ఈ పత్రిక పుటలలో వ్రాయనిచో అన్యాయమనబడును. వారు తమ శక్తి సామర్థ్యములన్నింటిని వర్గబేధములున్న కూడ వాటిని పట్టించుకోకుండా ముస్లిం సమాజ శ్రేయస్సు కొరకు ఖర్చు చేసిరి. వీరు నేడు ముస్లిం సమాజ రాజకీయ పరిస్థితులపై దృష్టి కేంద్రీకరిస్తూనే మరోవైపు ముస్లిం సమాజ పటిష్టతకు, ప్రచారంనకు, వ్యాపార కార్యక్రమాల వైపు కూడ దృష్టిని కేంద్రీకరించుటలో నిమగ్నమైపోయారు. ఈ పటిష్ట జమాఅత్ నడవడిక ఇస్లాం వైభవము కోసం ప్రత్యేకించి, బిస్మిల్లా మిద్దేలపై కూర్చొని ఇస్లాం కోసం సేవ చేయుచున్నామని గొప్పలు చెప్పుకుంటూ నినాదాలు చేసే స్వచ్ఛత రహితుల కోసం సాధారణముగా ఒక మార్గదర్శకంగా నిలుచును.

(ఖాలిద్ మాస పత్రిక, సయద్నా ముస్లేహ్ మౌవూద్ సంచిక, జూన్ , జులై 2008, పుట 320-321)

వారు మరల ఇలా వ్రాసిరి. మౌల్వీలు అనబడే మీరు కేవలం మిద్దేలపై కూర్చొని వాగ్దానాలు చేస్తూంటారు. కాని వీరు ఆచరించి చూపుతారు.

మరల ఒక ప్రముఖ ఖుర్‌ఆన్ విశ్లేషకులు అల్లామా అబ్దుల్ మాజిద్ దరియాబాది సిద్ఖ్-ఏ-జదీద్ సంపాదకులు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరణం పట్ల సంతాప సూచికను ప్రచురిస్తూ ఇలా వ్రాసిరి. అందులో వారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఖుర్‌ఆన్ సేవలను ప్రశంసిస్తూ ఇట్లు వ్రాసిరి. ఖుర్‌ఆన్ మరియు ఖుర్‌ఆన్ బోధనలను అంతర్జాతీయ స్థాయిలో వ్యాపింపజేయడంలో మరియు ఇస్లాం యొక్క వైభవోపేతమైన ప్రచారం కోసం వారు చేసిన సేవలు ఎంతో సహసోపేతమైనవి, వీటిని వారు తమ జీవితాంతము కొనసాగించిరి. అల్లాహ్ తాలా వారికి ప్రతిఫలము

నొసంగుగాకా! విజ్ఞాన పరంగా వారు అందించిన ఖుర్‌ఆన్ యొక్క వాస్తవాలు, సత్యాలు, అనువాదాలు, విశ్లేషణలు, వాటి స్థాయి ఎంతో ఉన్నతమైన స్థాయిని ఆక్రమించుకున్నాయి.

(సిద్కే జదీద్ లక్నో, నవంబరు 18, 1965, ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 3, పుట 168)

ఒక అమెరికా ఫాద్రి ఒకసారి ఖాదియాన్‌కు వచ్చెను. ఈ సంఘటన కూడ అంతర్గత, బహిర్గత విజ్ఞానములను వెల్లడించును అను దానికి ఒక నిదర్శనం. ఇది 1914వ సం॥కు చెందిన విషయం. అతడు కొంత మంది అహ్మదీయుల ముందుర చాలా ముఖ్యమైన కొన్ని ప్రశ్నలు అడుగెను. అంతేగాకా మరల ఇట్లనెను. నేను అమెరికా నుండి ఇక్కడి వరకు వచ్చాను. ఈ మధ్యలో ఎందరో ఉలమాలను కలసి ఈ ప్రశ్నలను ప్రశ్నించగా ఏ ఒక్కరు కూడ సంతృప్తికరమైన సమాధానములు ఇవ్వలేదు. కావున నేను ఈ ప్రశ్నలను మీ ఖలీఫాను అడుగుటకు వచ్చాను, వారు వీటికి ఎలాంటి సమాధానములు ఇచ్చెదరో చూచెదనని తెలిపెను. మౌల్వీ ఉమర్ దీన్ షమూల్వీగారు ఈ విధముగా తెల్పిరి. ఆ సందిగ్ధముగా, సమస్యాత్మకముగా ఉన్న ప్రశ్నలను విన్న తరువాత నాలో ఈ ఆలోచనలు కలిగెను. హజ్రత్ గారు పూర్తిగా నవయువకుని దశలో ఉన్నారు. ధార్మిక విద్యను కూడ వారు క్రమబద్ధముగా నేర్చుకోలేదు. వయస్సు కూడ చిన్నది. అనుభవం కూడ చాలా తక్కువగా ఉన్నది. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఏమాత్రం ఇవ్వలేరు. ఇదే జరిగినచో ఈ జమాఅత్‌కు చాలా చెడ్డ పేరు వచ్చును. ప్రపంచీకులందరు చెవులు కొరుకుందురు. ఎందుకనగా ఒకవేళ హజ్రత్ గారు ఈ ప్రశ్నలకు సమాధానములు ఇవ్వనిచో ఈ ఫాద్రి అమెరికాకు తిరిగి వెళ్ళి అహ్మదీయుల ఖలీఫాకు ఏమియు తెలియదని, క్రైస్తవుల ముందు ఏ మాత్రం పోటికి నిలువలేదని, ఇతడు కేవలం పేరుకు మాత్రమే ఖలీఫా అని, ఏ మాత్రం పరిజ్ఞానం లేదని ప్రపంచమంతయు ప్రచారం చేయును. ఆ మౌల్వీ గారు ఇలా ఆలోచించెను. మరల మౌల్వీ గారు ఇలా తెల్పిరి. ఇలాంటి పరిస్థితి వలన నేను చాలా సందిగ్ధంలో పడ్డాను. అంతేగాకా ఆ అమెరికా ఫాద్రి ఖలీఫాను కలువకుండా తిరిగి వెళ్ళిపోవుటకు నేను చాలా వరకు ప్రయత్నించాను. కాని నా ప్రయత్నాలన్ని విఫలమైనాయి. ఎలాగైనా కలసి వెళ్ళుతానని పట్టుబట్టడం జరిగింది. అందువలన నేను హజ్రత్ గారికి వద్దకు వెళ్ళి మిమ్ము కలుసుకొనుటకు, కొన్ని ప్రశ్నలు అడుగుటకు అమెరికా నుండి ఒక ఫాద్రి వచ్చాడు, కావున నేను ఏమి చేయవలెను అని విన్నవించెను. అందుకు హుజూర్ గారు నిర్భయముగా అతనిని తీసుకొనిరమ్ము అని అదేశించిరి. మరల వారిట్లు తెల్పిరి: అతనిని తీసుకొని నేను హుజూర్ వద్దకు వెళ్ళాను. వారి ఇరువురి మధ్యలో అనువాదకుడిని కూడ నేనే. అమెరికా ఫాద్రి కొంత సమయం తమ పరిచయంను వివరించాకా తన ప్రశ్నలను హుజూర్ గారిని అడుగెను, వాటిని అనువదించి నేను హుజూర్ గారికి తెల్పినాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఎంతో ప్రశాంతముగా ఆ ప్రశ్నలను ఆలకించెను. వెంటనే అతనికి సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వడం జరిగింది. ఆ సమాధానాలను విన్న తరువాత నేనే ఆశ్చర్యపోయాను. ఆ ప్రశ్నలకు అంత వివరముగా, విశ్లేషణాత్మకముగా సమాధానములు ఇచ్చెదరని నేను ఏ మాత్రం ఊహించలేదు. ఆ సమాధానాలను నేను ఆంగ్లములో అనువదించి ఆ ఫాద్రికి వినిపించగా అతడు కూడ ఆశ్చర్యపోయెను. అంతేగాకా ఇంత వరకు ఇలాంటి వివేకవంతమైన, ఆధారభరిత సమాధానాలను నేను ఎక్కడ వినలేదని, మీ ఖలీఫా గారు చాలా గొప్ప విశ్లేషకులని, ధార్మిక ప్రపంచము పట్ల వారికి చాలా అవగాహన కలదని అంగీకరించెను. ఆపై అతడు హుజూర్ గారి చేతిని ముద్దాడి తిరిగి వెళ్ళిపోయెను.

(ఖాలిద్ మాస పత్రిక, సయద్నా ముస్లేహ్ మౌవూద్ సంచిక, జూన్ , జులై 2008, పుట 319-320)

ఫిబ్రవరి 1945వ సం॥లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) లాహోర్‌లో గల అహ్మదియ్యా ఆసుపత్రిలో ఇస్లాం ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై ఎంతో ప్రభావవంతమైన ప్రసంగంనిచ్చిరి. ప్రాపంచిక విజ్ఞానం పట్ల కూడ వారికి చాలా అవగాహన కలదు. ప్రసంగం తరువాత సభాధ్యక్షుల వారు గౌ॥ లాల రాంచంద్రంచంద్ గారు ఒక సంక్షిప్త ప్రసంగం చేసిరి. అందులో వారు " నేను ఎంతో అదృష్టవంతుడనని నన్ను నేను భావించుకుంటున్నాను. ఇంతటి అరుదైన ప్రసంగంను వినే భాగ్యము నాకు లభించింది. అహ్మదియ్యా జమాఅత్ అభివృద్ధి చెందుతున్నదనే విషయం నాకు ఆనందంను కల్గిస్తుంది. మీరు ఆలకించిన ఈ ప్రసంగంలో ఎన్నో క్రొత్త విషయాలు, మరెన్నో అరుదైన సూచనలు హుజూర్ గారు తెల్పినారు, ఈ ప్రసంగం ద్వారా నాకు చాలా ప్రయోజనం చేకూరింది. బహుశా మీరు కూడ ఈ విలువైన ప్రసంగం నుండి ప్రయోజనం పొంది ఉండవచ్చును. ఈ సభలో కేవలం ముసల్మానులే కాకుండ ముస్లిమేతరులు కూడ పాల్గొనడం సంతోషంను కల్గించింది.ముసల్మానుల మధ్య ముస్లిమేతరుల మధ్య సత్సంబంధాలు ఏర్పడచున్న విషయం కూడ నాకు ఆనందంను కల్గిస్తుంది. అహ్మదియ్యా జమాఅత్ యొక్క అనేక మంది మహానుభావులతో నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం నాకు లభిస్తూనే ఉంటుంది. ఈ జమాఅత్ ఈ దేశంనకు ప్రయోజనం చేకూర్చు విధముగా ఇస్లాంను గూర్చి ప్రచారం చేస్తుంది. ఇస్లాం ధర్మము తన శాసనంలో కేవలం ముస్లింలను గూర్చి వెల్లడించిందని, ముస్లిమేతరులను గూర్చి ఏమాత్రం పట్టించుకోలేదని నేను నమ్మేవాడిని, కాని నా ఈ ఆలోచన తప్పు అని నేడు తెలిసింది. ఈ రోజు అహ్మదియ్యా జమాఅత్ ఇమాం ప్రసంగం ద్వారా తెలుసుకున్నదేమనగా, ఇస్లాం ధర్మము మానవజాతి అంతటికి సమానత్వంను గూర్చి బోధిస్తుంది. ఈ విషయంను విన్న తరువాత నేను చాలా సంతోషించాను. ఇలాంటి ఇస్లాం ధర్మమును గౌరవించడంలో మీకు ఎందుకు అభ్యంతరం కల్గుతుంది?. ఎంతో శ్రద్ధతో, ప్రశాంతగా సుమారు గంటన్నర పాటు మీరు హుజూర్ గారి ప్రసంగాన్ని విన్నారని పాశ్చాత్య దేశీయులకు తెలిసినచో భారతీయులు ఇంతగా అభివృద్ధి చెందినారా? అని వారు ఆశ్చర్యపోవుదరు. ఎంతో శ్రద్ధతో మీరు ప్రసంగంను విన్నందుకు మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. అదే విధముగా ఎంతో విలువైన ప్రసంగంనిచ్చి మన అందరికి ప్రయోజనం చేకూర్చినందున అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారికి మీ అందరి తరుపునా మరియు నా తరుపునా పదే పదే, లక్షల కొలది కృతజ్ఞతలు తెల్పుచున్నాను" అని వారు తెలియజేసిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 10, పుట 495-496 ప్రచురణ ఖాదియాన్ 2007)

అదే విధముగా గౌ॥ అఖ్తర్ ఓరాన్వి ఎం, ఏ ఉర్దూ విభాగ అధిపతి గారు, పట్నా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అబ్దుల్ మన్నాన్ బెదల్ ఫార్సి విభాగ మాజి అధిపతులు తఫ్సీర్ కబీర్‌ను గూర్చి తమ కన్నులతో వీక్షించిన ఒక సంఘటనను ఇలా వివరించిరి. నేను ఒకటి తరువాత మరొకటి చొప్పున హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని గారి తఫ్సీర్ కబీర్ యొక్క కొన్ని భాగాలను ఫార్సి విభాగం పాట్నా కాలేజ్ ప్రస్తుతం షభియ కాలేజ్ ప్రిన్సిపల్‌గా సేవలందిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ మన్నాన్ బెదల్ గారికి అందించాను. వారు ఆ భాగాలను చదివి ఎంతగా ప్రభావితులైనారనగా, వారు వెంటనే ఆ భాగాలను పాట్నాకు చెందిన శంషుల్ హుదా అరబి మదర్సాకు చెందిన ముఖ్యాధికారికి చదువుటకు ఇచ్చిరి. ఒక రోజు అనేక మంది ముఖ్యాధికారులను ఆహ్వానించి తమ తమ అభిప్రాయాలను తెలుపమని కోరుకొనిరి. ఖుర్‌ఆన్ బోధనలతో పూర్ణించబడునని భవిష్యవాణి కూడ గలదు. అందుకే ఒక ముఖ్యాధికారిని అడుగగా వారు ఫార్శి విశ్లేషణలో ఇంత గొప్పగా మరే విశ్లేషణ లేదని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత అబ్దుల్ మన్నానం గారు ఖుర్‌ఆన్ బోధనలలో ప్రావీణ్యతను పొందిన అరబి ముఖ్యాధికారిని అడుగగా అతడు మౌనం పాటించెను. కొంత సమయం తరువాత వారిలో ఒకరు పాట్నాలో అన్ని రకాల అరబి తఫ్సీర్‌లు లభించవు. కావున ఇరాన్ మరియు ఈజిప్ట్‌కు చెందిన తఫ్సీర్‌లను చదివిన తరువాతయే సరైన నిర్ణయం తీసుకోగలమని సలహా ఇచ్చిరి. ఆ తరువాత ప్రొఫెసర్ గారు పూరతన అరబి విశ్లేషణల గూర్చి చర్చ ప్రారంభించిరి. ఆ తరువాత ఇలా తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. మిర్జా మహమూద్ చేసిన విశ్లేషణ మరే భాషలో లభించదు. మీరు ఈరాన్ మరియు ఈజిప్ట్‌ల నుండి నూతన విశ్లేషణలను తెప్పించి చదివిన తరువాత కొన్ని నెలలకు నాకు మీ అభిప్రాయం తెలపండి అనిరి. అరబి మరియు ఫార్శి విభాగాలకు చెందిన ఉలమాలు భిక్కమొఖాలు వేసిరి.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 9, పుట 158-159 ప్రచురణ ఖాదియాన్ 2007)

ఖురైషి అబ్దుర్రహ్మాన్ సకీర్ గారు హుజూర్ గారి మంత్ర ముగ్దుల్ని చేయు విజ్ఞానమును గూర్చి తెల్పుచూ ఇలా అనిరి.

హుజూర్ గారు సిఖిర్‌లో బస చేసినప్పుడు మిత్రులందరు తమ అహ్మదియేతర బందువులను హుజూర్ గారికి పరిచయం చేయుటకు తీసుకవచ్చేవారు. తమ విజ్ఞానం పట్ల గర్వం ఉన్నటువంటి ఒక వ్యక్తిని కూడ ఆ క్రమంలో తీసుకవచ్చిరి. హుజూర్ సమావేశంలో ఆసీనులై ఉన్నారు, మిత్రులు ప్రశ్నలు అడుగుచుండగా, హుజూర్ గారు సమాధానములు ఇస్తున్నారు. కాని ఆ వ్యక్తి మొదటి నుండి సమావేశ చివరి వరకు నిశబ్ధంగానే ఉండెను. సమావేశం పూర్తి అయిన తరువాత నేను అతనితో మీరు ఎందుకు ప్రశ్నలు అడుగలేదని తెలుసుకొంటిని. అందుకు అతడు ఇక్కడ ప్రశ్నించకపోవడమే నా వివేకమని సమాధానమిచ్చెను. అతడు కఠినంగా వ్యతిరేకించేవాడు. కాని హుజూర్ గారి సంభాషణలతో ఎంతగా ప్రభావితుడైనాడనగా " ప్రశ్నలు అడగడం అటుంచి నేను ఇక్కడి నుండి క్షేమముగా నా విశ్వాసంతో వెళ్ళినచో అదే పదివేలు." తెలిపెను. (ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 5, పుట 553)

పారిస్ అనే ఒక వార పత్రిక సంపాదకుడు లాల కరం చంద్ మరి కొంత మంది పాత్రికేయులతో కలసి ఖాదియాన్ వెళ్ళెను. హుజూర్ (ర) గారితో ప్రభావితులై తిరిగి వెళ్ళిపోయిరి. ఆ తరువాత తమ పత్రికలలో ఆ ప్రయాణంను గూర్చి ఒక వ్యాసంను వ్రాసిరి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెళ్ళడించిరి. మేము జఫరుల్లాహ్ ఖాన్ గారినే ప్రముఖవ్యక్తులని భావించేవారము. అనగా చౌద్రి జఫరుల్లాహ్ ఖాన్ గారు, వారు ఆ కాలంలో వైస్రాయి యొక్క ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉండేవారు. కాని బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ గారి ముందు వారి స్థాయి కేవలం ఒక బాలుడిని పోలి ఉండెను. వారు అన్ని విషయాలలో చౌద్రి గారి కంటే ఉత్తమమైన అభిప్రాయమును కల్గి ఉన్నారు. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని స్థాయి ఎంతో గొప్పదని, ఎన్నో ఆలోచనలు గలవారని, ఉత్తమ ఆధారాలు చూపేవారని భావించసాగిరి. వారిలో నాయకత్వ లక్షణాలు అమితముగా గలవు. ఇలాంటి వ్యక్తి ఒక దేశాన్నే చాలా సులువుగా అభివృద్ధి పథంలోకి తీసుకవచ్చును. (ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 5, పుట 558)

జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొనుటకు ఒక మేధావి వచ్చెను. అతడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు మరియు వారి అనుచరులను గూర్చి తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి. నేను క్షుణ్ణముగా పరిశీలించిన మరొక విషయమేమనగా, వర్గము మొత్తం, సమూహము అంతయు, సమాజమంతయు కేవలం ఆ పరిశుద్ధ ఖలీఫా యొక్క చిన్న వేలు సంజ్ఞలతో నడుస్తున్నది. హజ్రత్ ఇమాం జమాఅత్‌ను గూర్చి గల మా అభిప్రాయమేమనగా వీరికి కలం శక్తి గలదు, ఉపన్యాస మెళికలు కూడ వచ్చును. ఒక వర్గానికి మార్గదర్శనం చేయుటలో అతి గొప్ప నాయకుడు.

(ఫజలే ఉమర్ జీవిత చరిత్ర, సంపుటి 5, పుట 538)

అల్లామ నియాజ్ ఫతహ్ పూరి గారు తఫ్సీరే కబీర్ మూడవ భాగంను పఠించిన తరువాత ఇలా వ్రాసిరి. కొన్ని రోజులుగా నేను తఫ్సీరే కబీర్ మూడవ భాగంను చదువుచున్నాను. నేను దానిని ఎంతో క్షుణ్ణముగా ఆధ్యాయణం చేయుచున్నాను. పవిత్ర ఖుర్‌ఆన్ పఠనపు ఒక నూతన ఒరవడిని వారు సృష్టించారనుటలో ఎలాంటి సందేహం లేదు. తన అనువాదం దృష్ట్యా ఈ తఫ్సీర్ నూతనత్వంనకు తెర తీసింది. ఇందులో ఆధారాలను, ఆలోచనలను సమపాళ్ళలో సమకూర్చడం జరిగింది. ప్రతి అక్షరం నుండి వారి విజ్ఞానం, వారి దూరదృష్టి, వారి అసాధారణ ఆలోచన శక్తి, వారి విశ్లేషణ మనకు కనిపిస్తునే ఉంటాయి. ఇంతకాలం నేను ఎందుకు వీటికి దూరముగా ఉన్నానని విచారమును వ్యక్తం చేస్తున్నాను. నేను వారి భాగాలన్ని చదివినచో ఎంత భాగుండునో!. నిన్న హూద్ ఆధ్యాయమును గూర్చి హజ్రత్ లూత్ అలైహిస్సలాంను గూర్చి వారి ఆలోచనలను చదివి నేను ఆశ్చర్యచకితుడనైనాను. వారు ఇతర విశ్లేషకులకు భిన్నముగా ఒక నూతన ఒరవడిలో హూ, లా లపై చేసిన విశ్లేషణ అమోఘం. దానిని పొడుగు సామర్థ్యం నాకు లేదు. అల్లాహ్ తాలా వారిని చాలా కాలం క్షేమముగా కాపాడును గాకా!.

జమాఅత్ సభ్యులు, జమాఅత్ యేతర సభ్యుల అభిప్రాయముల ప్రకారం భవిష్యవాణి సత్యము స్పష్టమైనది. నేడు జరుగుచున్న సభలలో భవిష్యవాణి ప్రస్తావన, వారి ఘన కార్యముల ప్రస్తావన జరుగుచున్నది. వాటిని విని మనము హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్ స్థాయి, అంతస్థులు పెరుగుటకు దుఆలు చేయవలెను. మనం మన ఆత్మ పరిశీలన కూడ చేసుకోవలెను. అహ్మదియ్యత్ అభివృద్ధి కొరకు దృఢ సంకల్పంతో తమ ప్రతిభను, సామర్థ్యములను జమాఅత్ ప్రతి సభ్యుడు వినియోగించవలసిన అవసరం ఎంతైన గలదు. మనమిలా చేసినచో అహ్మదియ్యత్ అభివృద్ధిని మనము గతము కంటే ఎక్కువ పూర్తి అయినట్లు చూడగలము. అల్లాహ్ తాలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాకా !. (ఆమీన్)

---

**(7వ పేజి తరువాత చదువుము)**

ద్వేశాలను పెంపొందిస్తున్నారు. నేను తెల్పినట్లు వీరిలో ముస్లిమేతరులు మరియు ముస్లిం ఉలమాలు కూడ ఉన్నారు. ఒక మతానికి వ్యతిరేకముగా వారు ఇలాంటి చర్యలకు పాల్పడుచున్నారు. వారు ముస్లిమేతరులు అయినందునే ఇలాంటి చర్యలకు పూనుకొనుచున్నారు. కొందరు ధర్మం పేరుతో అల్లాహ్ తాలా పంపిన వారికి వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుచున్నారు. ఈ ఇరువురి గురించే **వమిన్ షర్రి నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్** లో చెప్పబడింది.

సూరహ్ అన్నాస్‌లో అల్లాహ్ తాలా యొక్క రబూబియ్యత్ (పరిపాలకుడు), మాలికియ్యత్ (ప్రభువు), మరియు నిజమైన దైవమనే ప్రస్తావన కలదు. దీనిని వివరించి షైతాన్ నుండి రక్షణ పొందుటకై అతని ఆశ్రయం పొందుటను గూర్చి నేర్పడం జరిగింది. ప్రపంచంలో నేడు నాస్తికత్వం చాలా వేగంగా వ్యాపిస్తుంది. అంతేగాకా ప్రపంచ వ్యామోహము సమాజాన్ని చెడగొట్టి యువతను ప్రభావితం చేస్తుంది. ఈ దుఆల పఠించి తమపై ఊదుకోవడంతో పాటు తమ పిల్లలపై కూడ ఉండాలి. అప్పుడే మన రాబోవు తరాలు ఇటువంటి అంధాకారము నుండి సురక్షితముగా ధర్మముపై పయనిస్తూ, అల్లాహ్ తాలా ఏకత్వాన్ని అర్థం చేసుకొనుచు ముందుకు సాగిపోవాలి. అల్లాహ్ తాలా మనందరికి ఈ సూరాహ్‌ల భావాన్ని గ్రహించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడిచే భాగ్యాన్ని ప్రసాదించు గాకా!, దైవ ఏకత్వాన్ని అర్థం చేసుకునే వారలను చేయుగాకా!. అతని ముందు తప్ప మరెవరి ముందు కూడ సాష్టంగాపడకూడదు. అతడినే సర్వ శక్తి వంతుడిగా భావించాలి. ఇది అన్ని విధాలుగా బహిర్గతం కావాలి. అల్లాహ్ తాలాయే సర్వ కాంతులకు మూలం. సర్వ ప్రాణులకు ఆధారం. ప్రజల ఉపద్రవం నుండి రక్షణకై ఇతరులను సహాయం అడుగుట కంటే అల్లాహ్ తాలా ముందే మోకరిల్లు వారలను చేయుగాకా!, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రకాశం గల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడం ద్వారా మనం పొందిన ఈ కాంతి ఎల్లప్పుడు మనలోనే ఉండాలని, మనం ఎన్నడు అంధాకార చీకట్లో కొట్టుకపోరాదని దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా బహుమతులలో నుండి మనకు లభించిన ఖిలాఫత్ బహుమానంను ఎల్లప్పుడు అంటి పెట్టుకొనే వారలము కావలెను. నష్టాన్ని కల్గించే ప్రతి సంక్షోభం నుండి అల్లాహ్ తాలా మనలకు రక్షించుగాకా!, ప్రాపంచిక మరియు ధార్మిక సంక్షోభం నుండి కూడ మనలను రక్షించుగాకా!.

ప్రతి ఈర్ష్యపడువాని ఈర్ష్యనుండి అల్లాహ్ తాలా మనలను రక్షించుగాకా!, ఎల్లప్పుడు అల్లాహ్ తాలానే మన ప్రభువని, పోషకుడని భావించిమనం ఆయన రక్షణలో ఉండాలి. అల్లాహ్ తాలా చక్రవర్తులందరి కంటే గొప్ప చక్రవర్తి అని భావించాలి. ఆ నిజమైన దైవం యొక్క ఆరాధన హక్కులను పూర్తిగా చెల్లించుటకు నిరంతరం కృషి చేయాలి. సందేహాలను కల్పించే వారి చర్యల నుండి రక్షింపబడుగాకా!. ఎలాంటి సందేశాలు కలుగకుండా ఉండునట్లు తమ హృదయాలను పవిత్రం చేసుకొనుటకు ప్రయత్నించు వారలను చేయుగాకా!, ఇందుకొరకు అల్లాహ్ తాలా శరణు కోరుకోవలెను. అల్లాహ్ తాలా మనకు ఈ అవకాశమును కల్పించుగాకా!, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాను సారం మనం నిద్రించే ముందు, నిద్ర నుండి మేల్కొనిన తరువాత నిత్యం ఈదుఆలను పఠించి మనపై ఊదుకునే వారలను చేయుగాకా!, అల్లాహ్ తాలా మనకు ఈ సౌభాగ్యాన్ని కల్పించుగాకా! (ఆమీన్).

**(2వ పేజి తరువాత చదువుము)**

నమాజ్ సలుపువారు దుష్టత్వములలో పడరని మనకు అల్లాహ్ తఆలా తెలిపెను. ఒక చోట అతడిట్లనెను.

اِنَّ الصَّلٰوةَ تَنۡهٰى عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡكَرِ (العنكبوت:46) (అల్ అన్కబూత్:46)

అనగా నిశ్చయముగా నమాజ్ అన్ని సిగ్గుమాలిన, ఇష్టము లేని విషయముల నుండి నివారించును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మా పిల్లలు హద్దులు దాటుచున్నారు, సమాజముతో వారు ప్రభావితమగుచున్నారని నాతో భేటి అగుటకు వచ్చినప్పుడు తల్లులు ఫిర్యాదు చేస్తుంటారు. తల్లిదండ్రులు స్వయముగా తమ విశ్వాసములను దృఢపరచుకున్నచో, అల్లాహ్ తఆలా ఆదేశములను పూర్తిగా పాటించినచో, ప్రార్థన వైపు దృష్టి సారించినచో పిల్లలకు కూడ ఇది అలవాటగును. బాల్యము నుండే ఆప్యాయతతో ప్రార్థన చేయవలెను, నమాజ్ చదవాలని చెప్పినచో అల్లాహ్ తఆలా తరపున లభించు మార్గదర్శనము, ఆదేశమును పాటించు శుభము వలన పిల్లలు ఎన్నడు చేయిదాటి పోయేవారు కాదు. వయసు పెరిగిన కొద్ది, తెలివి తేటలు వచ్చిన కొద్ది, ఆలోచనా శక్తి పొందిన కొద్ది విశ్వాసములో ప్రగతి చెందేవారు. కావున మన సంతానమును రక్షించుకొనుటకు, తమను తాము రక్షించుకొనుటకు అల్లాహ్ తఆలా అనేక పద్ధతులను నేర్పించెను. మనము పాటించనిచో మన పొరపాటే అగును. తుదకు నేను అడిగిన తరువాత చాలా మంది తల్లిదండ్రులు క్రమం తప్పకుండా నమాజులు చదవరని తేలినది. కనుక ఈ విషయము గురించి చింతించగలరు, శ్రద్ధ చూపగలరు. తమను తాము కూడ రక్షించుకోగలరు. తమ సంతానమును కూడ రక్షించగలరు. తమ విశ్వాసమును కూడ రక్షించుకోగలరు. అల్లాహ్ తఆలా ఇష్టమైన దాసులలో చేరుటకు తమ సంతాన విశ్వాసములను కూడ రక్షించుకొనుము.

మేము నమాజులు చదువుతాము, పిల్లలను కూడ సంస్కరించుచున్నామని అయినను ఏ కారణము వలన లేదా నమాజులు చదివినను వారి సంస్కరణ సరిగ్గా జరగలేదో మాకు తెలియదని సాధారణంగా భార్యాభర్తలిద్దరు అంటారు. వాస్తవమేమనగా మన నమాజుల, విశ్వాస గట్టితనపు హక్కును మనము చెల్లించలేదు. కనుక ఇటు వైపు చాలా శ్రద్ధ చూపించవలసిన అవసరము గలదు. కొన్ని సార్లు తల్లిదండ్రులు బాల్యములో అవసరాన్ని మించి కఠినత్వము చూపుతారు. దీని వలన కూడ బాలుడు పెద్దగైన తరువాత చెడిపోవును. సంక్షిప్తముగా చెప్పాలంటే తాము కూడ తమ సంతానమున కూడ నమాజులను అలవర్చుకొనుట చాలా అవసరము. ఇప్పటికి తల్లిదండ్రులు స్వయముగా నమాజులు సలిపినచో పిల్లలు రాను రాను మీ దుఆల వలన సన్మార్గమును అవలంభింతురు. అహ్మదియ్యత్‌ను బాలుడు పాటించినచో లేదా అహ్మదియ్యత్‌ను పాటించిన ప్రతి ఒక్కరు ఇన్ షా అల్లాహ్ తప్పక ఒకప్పుడు పుణ్యములను ఆచరింతురు. విశ్వాసములను దృఢపరచుటకు పుణ్యములలో ముందంజ వేయవలసిన నిబంధన గలదు. పుణ్యములను ఆచరించుటకు అన్నిటికంటే ముఖ్యము అల్లాహ్ తఆలా ఆరాధనే. అతని సంపూర్ణ విధేయత అవసరము. సంపూర్ణ రీతిలో విధేయత వహించినచో సత్యముపై నిలిచేవారగుదురు. ప్రాపంచిక లాభము లేదా ప్రాపంచిక ప్రయోజనములు కలిగించు విషయములు మిమ్ములను అల్లాహ్ తఆలా ఆదేశముల నుండి దూరము చేయవు. ఫలానా చోట తప్పుడు మాటలు మాట్లాడి నేను ప్రాపంచిక లబ్ది పొందాలని మీకెన్నడు ఆలోచన కలుగదు. లేదా ఫలానా స్త్రీ నాతో మంచిగా వ్యవహరించలేదు అందుకే ఆమెను అపనిందకు గురిచేయాలని, ఆమె గురించి తప్పుడు మాటలు వ్యాపింపజేయాలని ఆలోచన రాదు. లేదా అత్తమామలతో కోపము వలన పొరపాటు మాటలు వారికి అంటగట్టాలని భావించరు. లేదా పిల్లల తప్పిదములను దాచుటకు వ్యవస్థ ముందు లేదా చట్టము ముందు తప్పుడు సాక్ష్యము ఇవ్వకూడదు. ఈ విషయములన్నియు ఒకరిలో యున్నచో అతని విశ్వాసము కూడ వృధా అయ్యెను. అందుకే విశ్వాసి కొరకు وَاجۡتَنِبُوۡا قَوۡلَ الزُّوۡرِ అనగా అబద్ధము నుండి దూరముండుమను ఆదేశము గలదు. మరల ఇట్లనెను. لَا يَشۡهَدُوۡنَ الزُّوۡرَ అల్లాహ్ తఆలా ప్రత్యేక దాసుల గుర్తింపు ఏమనగా వారు అసత్య సాక్ష్యములు ఇవ్వరు."

(అల్ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 1 పుట 176, 178)

సోదరీమణులారా! మహిళల పాత్ర సమాజములో ఎంతో కీలకం. ఒక మహిళ ప్రాథమిక పాత్ర ఆమె గృహము నుండి మొదలగును. ఆమె అక్కడ ఒక భార్య, ఒక తల్లి స్థాయిలో లేదా ఇంకా వివాహము కానిచో భావి తల్లిగా తన పాత్ర పోషించును. సదా నిష్కాపరతను పాటించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు సూచించిరి. మహిళలు ఈ విషయమును అర్థము చేసుకున్నచో, దేవునితో భయపడినచో, నిష్కాపరత మార్గములను అనుసరించినచో సమాజములో వారొక విప్లవము సృష్టించగలరు. ఒక మహిళ తన భర్త గృహానికి పర్యవేక్షకురాలు. భర్త గృహములో లేనప్పుడు తమ పిల్లల సరియైన సంస్కరణ పట్ల అధిక శ్రద్ధ వహించుట ఆమె కర్తవ్యము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"గొప్ప ప్రామాణికమును పొందుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుట, దుఆ చేయుట ఒక ప్రాథమిక ఆయుధమని మన విశ్వాసము. అహ్మదీ తల్లులు ఈ విషయమును అర్థము చేసుకున్నచో భావి తరాలకు ఇది నమ్మకమగును. ఇందుకు అన్నిటి కంటే ముందు మహిళలు తమను ఆదర్శముగా నిలుపుకోవలెను. ఒక గొప్ప ఉదాహరణ స్థాపించుటకు ఐదు పూటల నమాజులు సలుపు వారై యుండుట చాలా కీలకమైన విషయము. అనంతరం మీ పిల్లలు కూడ క్రమం తప్పకుండా నమాజులకు అలవాటు పడినట్లు మీరు శ్రద్ధ చూపవలెను. పిల్లలు ఏడు సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ చదవాలని వారిని గట్టిగా ఆదేశించవలెను. ఇదే విధముగా ప్రేమానురాగముతో తమ భర్తలు కూడ నమాజ్ చదివేటట్లు శ్రద్ధ చూపవలెను. మీరు తమ గృహములోని సభ్యులందరిని ఫజర్ నమాజ్ కొరకు నిద్ర లేపవలెను. కొందరు పురుషులు ఈ విషయము వలన అసంతృప్తికి గురి కావచ్చును. నమాజ్ కొరకు నన్ను లేపుటకు మీరెవరని కూడ అనవచ్చును. భయపడవలసిన అవసరం లేదు. భర్త ఉదయం నమాజ్ కొరకు లేచినచో తన భార్యను లేపవలెను, భార్య మొదటగా నిద్ర లేచినచో భర్తను లేపవలెనని అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆదేశము గలదు. కనుక పురుషులు అసంతృప్తికి గురి కాకూడదు, మహిళలు కూడ భయపడవలసిన అవసరం లేదు."

(అల్ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 219)

మరో సందర్భమున సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"నమాజులను రక్షించుకొనుట, పర్యవేక్షించుట మనము, మన సంతానమును పాపముల నుండి, తప్పుడు పనుల నుండి దూరముండుటకు నమ్మకముగా యుండును. మనము క్రమం తప్పకుండా నమాజులు సలిపినచో మేము కూడ క్రమం తప్పకుండా నమాజులు సలుపవలెననే ఆలోచన పిల్లలలో కూడ ఏర్పడును. మన తల్లిదండ్రులు దీనిని రక్షించుకున్నట్లే మనము కూడ దీనిని రక్షించుకోవలెను. మేము క్రమం తప్పకుండా నమాజులు సలుపవలెననే ఈ విషయము ఆ పిల్లల మెదడులో నాటుకుపోయినచో, పాతుకుపోయినచో తల్లిదండ్రులు పిల్లల పట్ల సంతృప్తి చెందగలరు. అన్ని రకాల బహిరంగ అసభ్యత, పాపములు అన్ని వైపులా వ్యాపించిన ఈ పశ్చిమ సమాజములో తమ పిల్లలు కూడ దుష్టత్వమునకు పాల్పడవచ్చుననే చింతన ఎల్లప్పుడు యుండును. దుఆ కొరకు వ్రాస్తారు, అంటుంటారు కూడ. స్వయముగా వారు కూడ ప్రయత్నించుచుందురు. దుఆ కూడ చేస్తారు కావచ్చును.. ఈ పిల్లలను ఈ దుష్టత్వము, పాపముల నుండి రక్షించాలంటే అన్నిటి కంటే ముఖ్యము క్రమం తప్పకుండా నమాజులు సలుపుటయే. ఎందుకనగా ఇప్పుడీ పాపములు, మలినము నుండి రక్షించుటకు ఈ నమాజులు అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు నమ్మకము కలిగించుచున్నవి. అతడిట్లు తెలిపెను. اِنَّ الصَّلٰوةَ تَنۡهٰى عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡكَرِ (అల్అన్కబూత్:46) అనగా నమాజ్ పాపములు, సిగ్గుమాలిన విషయముల నుండి నివారించును.

అనగా ఈ నమాజులను రక్షించినందున ఈ నమాజుల ద్వారా అల్లాహ్ తఆలా కూడ నమ్మకము కలిగించెను. ప్రత్యేకంగా నా వద్దకు వచ్చినందున ఇప్పుడిది నా బాధ్యత అయ్యెను. నేను కూడ ఈ ప్రాపంచిక మలినములు, సిగ్గుమాలిన విషయముల నుండి రక్షింతును. వారిని సత్కర్మలకు అలవర్చుతును, ధర్మనిష్ఠాపరతపై స్థాపింతును.”

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 252)

అహ్మదీ మహిళలమైన మనందరిని ఉద్దేశించి మన ప్రియమైన హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా మరో సందర్భమున ఇట్లనిరి.

“జమాఅత్‌లో ఒక పెద్ద భాగముగా స్త్రీలున్నారు. కనుక తమ ప్రార్థనలు, సత్కర్మలు, సంతాన సంస్కరణ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన ప్రతిజ్ఞనను నెరవేర్చుచు జమాఅత్ అభివృద్ధి, మంచి పేరుకు కారకులు కాగలరు. అల్లాహ్ తఆలా ఆదేశముల పేరున ఉపదేశము చేయబడినప్పుడు దానిని సదా మంచిగా వినగలరు. తరువాత వచ్చే వారు మొదటివారి వలె తమ కర్మలను మార్చుకున్నప్పుడే మొదటివారితో కలిసిపోవుదురను శుభవార్తతో లబ్ది పొందుదురు. మగ అనుచరులు, ఆడ అనుచరులను అనుసరించవలెను. కూర్చో అను పిలుపు వినగానే మస్జిద్ బయటనే కూర్చొని ఈ ఆదేశము అందరి కొరకు కావచ్చును, జీవితము నమ్మదగినది కాదు అనుకోకుండా నేనీ క్షణంలో మరణించినచో అవిధేయుడిగా మరణింతునని భావించి పాక్కుంటూ రావడం మొదలు పెట్టెను ఒక అనుచరుడు.

ప్రార్థన విషయమునకు వచ్చినచో స్త్రీలు కూడ పురుషుల కంటే వెనుక యుండేవారు కాదు. ప్రాణ త్యాగ సమయము వచ్చినప్పుడు స్త్రీలు తమ పిల్లల ప్రాణాలను సమర్పించిరి. నేడు కూడ అటువంటి స్త్రీలున్నారు. త్యాగము చేయుటకు తమ పిల్లల కానుకలు సమర్పించిన స్త్రీలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌లో కూడ యున్నారు. కనుక ఏదేని ఆదేశమివ్వబడినప్పుడు మీరు కూడ ఎలాంటి సాకులు వెతకకుండా, వక్రభాష్యము చెప్పకుండా అందిన ఆదేశము ప్రకారము నడుచుకోగలరు. అప్పుడే సంపూర్ణ విధేయులనబడుదురు. అప్పుడే చింతిన గలవారనబడుదురు. ఏదో ఒక్క ఆదేశమును పాటించనందున అవిధేయులలో గణింపబడకుండా యుందురు గాక!”

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 98)

మరో సందర్భమున మన ప్రియమైన అధినేత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“ఏ వంశములలో తల్లులు పుణ్యస్తురాలుగా యున్నారో, క్రమం తప్పకుండా నమాజులు సలుపుతారో, జమాఅత్ వ్యవస్థకు విధేయులుగా యున్నారో, సభలు, సమావేశములలో క్రమం తప్పకుండా హాజరవుతారో, అన్ని రకాల సంస్కరణ కార్యక్రమాలలో తమ పనులను వీడి భాగస్వాములౌతారో, జమాఅత్ వ్యవస్థ పట్ల సంపూర్ణ విధేయత వహిస్తారో, అన్నిటిని మించి తమ పిల్లల కొరకు దుఆలు చేస్తారో ఇటువంటి గృహముల పిల్లలు సహజంగానే ధర్మము వైపు ఆసక్తి కలిగియుంటారు. తల్లిదండ్రుల పట్ల కూడ విధేయులై యుంటారు. కనుల తల్లిదండ్రులు స్వయముగా తమ పిల్లల కొరకు ఆదర్శులుగా యుండుట ఎంతో ముఖ్యమైన విషయము.”

(అల్ ఇజ్‌హార్ లివజాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 3)

అమ్మాజాన్ సంస్కరణ పద్ధతిని తెలుపుచు సయ్యిద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“హజ్రత్ ఉమ్ముల్ మొమినీన్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం రజియల్లాహు అన్‌హా గారు తమ పిల్లలను ఎలా సంస్కరించేవారు. ఈ విషయము గురించి వారి కుమార్తె సయ్యదహ్ నవాబ్ ముబారకహ్ బేగం రజియల్లాహు అన్‌హా గారు ఇట్లనిరి. ఈ వయసునకు చేరినను, ప్రత్యేక సాధారణ పుస్తక పఠనము చేసిన తరువాత కూడ నియమములకు అనుగుణమైన సంస్కరణ, శిక్షణ తల్లి గారి వద్ద తప్ప మరెక్కడా నేను పొందలేదు. ఉర్దు చదడం నేర్చుకున్నారు తప్ప వారు పాఠశాలలో విద్యాభ్యాసం చేయలేదు. ప్రవర్తనలు, సంస్కరణ గురించి వారి నియమ నిబంధనలను చూచి అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము, అల్లాహ్ మసీహ్ శిక్షణ అని భావించక తప్ప మరేమి అనలేము. బాలునిపై గట్టి నమ్మకము, విశ్వాసమును వ్యక్తపరచి తల్లిదండ్రుల నమ్మకమును వమ్ము చేయకూడదనే భావన కల్పించుట వారి శిక్షణలో ఒక పెద్ద నియమము. అనంతరం అబద్ధము పట్ల ద్వేషము, పౌరుషము, అభిమానము గురించి ఉత్తమ పాఠము నేర్పించేవారు. చెప్పినది వినేటట్లు పిల్లలను అలవర్చుము. అనంతరం పిల్లలు పొరపాటు చేసినా ఇబ్బంది లేదని మాతో కూడ వారెల్లప్పుడు అనేవారు. ఎప్పుడు నివారించినా అతడు వినును సంస్కరణ సంభవించును. చెప్పినది వినే అలవాటు ఒక్కసారి పడినచో సంస్కరణ ఆశ ఎప్పుడైనా యుండును. ఇదే వారు మాకు నేర్పించి యుండిరి. తల్లిదండ్రులు లేకున్నా మేము వారి అభీష్టమునకు విరుద్ధముగా ఏదైనా చేసే విషయమును మేము ఊహించలేము. నా పిల్లలు అబద్ధమాడరని హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ ఎల్లప్పుడు అనేవారు. ఈ నమ్మకమే మమ్ములను అబద్ధము నుండి దూరముంచడమే కాక ద్వేషము కలిగేలా చేసేది. వారు కఠినత్వము చూపిన సందర్భము నాకు గుర్తు లేదు. అయినను వారి ప్రత్యేక భయము యుండేది. ప్రపంచ సామాన్య నియమమునకు విరుద్ధముగా మేము వారి కంటే ఎక్కువ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అభయంగా యుండేవారము. అనగా తల్లి కంటే ఎక్కువ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నిర్భయంగా యుండేవారు. తల్లి గారు హుజూర్‌ను అధికంగా అభిమానించే, గౌరవించే విధమును చూచి మా హృదయములో హుజూర్ ప్రేమాభిమానము మరింత పెరిగేది. పిల్లల సంస్కరణ గురించి మరో ముఖ్యమైన వారిట్లు బోధించేవారు. మొదటి సంతాన శిక్షణపై పూర్తి శ్రద్ధ చూపగలరు. తరువాతి పిల్లలు అతన్ని చూచి వారంతట వారే సన్మార్గములో యుందురు. ఈ నిబంధనలను పాటించినచో పిల్లల భవిష్యత్తు నిజంగానే ఉజ్వలమగును.”

(సీరత్ ఉమ్ముల్ ముమినీన్ నుస్రత్ జహాం బేగం పుట 393-396)

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 24,25)

ఇంకా ఇట్లనిరి.

“కనుక ఈ విధముగా అహ్మదీ స్త్రీ బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ఎందుకనగా అహ్మదియ్యత్ భావి తరం మీ ఒడిలో సంరక్షణ పొందుచున్నది లేదా పొందును. ఈ స్థాయిని అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మిమ్ములను అనుగ్రహించుగాక! తద్వారా మీరు మీ సంతానము ఆట పాటలలో నిమగ్నమై ప్రవక్తను ఒంటరిగా విడిచిన వారిలో మీరు చేరకుందురు గాక! అల్లాహ్ తఆలా తెలిపిన విధముగా ఆట పాటలు, తుచ్ఛ కోరికల కంటే ఉత్తమమైన వ్యాపారములో మీరు సదా నిమగ్నమైయుందురు గాక! దీని ద్వారనే మీరు ఇహలోకములోనే కాక పరలోకములో కూడ స్వర్గమును పొందగలరు. ఈ ఆలోచన ప్రతి అహ్మదీకి కలుగవలెను. అహ్మదీ స్త్రీలకు నేను ప్రత్యేకంగా ఎందుకు చెప్పుచున్నానగా మీరు మీ ఉనికి వరకు మాత్రమే కాక భావి తరాలకు మీరు బాధ్యులు. భర్తల గృహములకు పర్యవేక్షకులుగా అయినందున మీరు కేవలం తమ అందమును దాచుకొనడమే కాక వాటిని రక్షించుకునేవారే కాక భవిష్యత్తులో తల్లిదండ్రుల పాత్ర పోషింతురు. మీరు అవలంభించిన పద్ధతి, మీరు జీవించిన విధానాన్నే వారు కూడ అవలంభింతురు. కనుక మీరు భావితరాల భవిష్యత్తుకు బాధ్యులు.”

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 289,290)

ఒక అహ్మదీ మహిళ అందమైన స్థాయి, ప్రభావితము చేసే వ్యక్తిత్వము గురించి మన ప్రియమైన అధినేత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“ఇస్లాం వర్ణించిన మహిళ అందమైన చిత్రమిది. దీని ద్వారా పరిపక్వత కలిగిన గౌరవనీయ వ్యక్తిత్వము కనిపించును. ఆమె సతీమణిగా యున్నప్పుడు తన భర్త గృహాన్ని రక్షించును, భర్త ఇంటికి చేరుకున్నప్పుడు ఇద్దరు తమ పిల్లలతో ఒక చిన్న పాటి స్వర్గపు ఆనందము పొందుతారు. ఆమె తల్లిగా యున్నప్పుడు బాలుడు తనను తాను ఆమె ఒడిలో సురక్షితముగా భావించుచుండును. బాలునికి శిక్షణనిచ్చినప్పుడు బాలుని మెదడులో ఎన్నడు తప్పు చేయని, ఆమె పాదముల క్రింద స్వర్గము యున్న దైవదూత ఆలోచన

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 05-12 APR 2018 Issue No. 14-15

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఏర్పడును. నేను వారిని ఆనుసరించాలి అనే ఆలోచనే కలుగును. ఆమె కోడలుగా యున్నప్పుడు కుమారుల కంటే ఎక్కువ అత్తమామలకు సేవకురాలగును. ఆమె అత్తగా యున్నప్పుడు కుమార్తెల కంటే ఎక్కువ కోడళ్లను ప్రేమించును. ఇస్లాం బోధన తరువాత స్త్రీ పోషించే పాత్రల గురించి ఈ విధముగా వివిధ బంధుత్వములను గణించుచు ఒక అందమైన భావన కల్పించుకుంటూ పోగలరు. అప్పుడు ఇటువంటి స్త్రీల మాటలు తూటల వలె పేలును. సమాజములో వాటి మెరుపు కూడ కనిపించును."

(జల్స సాలానా జర్మని 2003 సందర్భమున స్త్రీలతో ఉపన్యాసము)
(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 33)

మరో సందర్భమున ప్రియమైన నాయకులు అహ్మదీ తల్లులనుద్దేశించి ఇట్లనిరి.

"ఓ అహ్మదీ తల్లులారా! అదృష్టవంతులైన తల్లులారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పాటించుచు మీరు ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించినారు, అతని విధేయురాలైరి, ప్రపంచ వ్యతిరేకతను ఎదుర్కొనిరి. మేము సదా ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యనిస్తామని ప్రతిజ్ఞ చేసిరి. కనుక మనమీ ప్రతిజ్ఞ నుండి దురమగుచున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోగలరు. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చే విషయములో మనము మన ఉనికి వరకు మాత్రమే పరిమితము కాలేదు కదా! మనము దీనిని ముందుకు కొనసాగించుచున్నామా! ఈ ప్రతిజ్ఞను మనము భావి తరాలలో మార్చినామా! మన ఒడిలో పెరుగుచున్న సంతానము దయామయుని దాసులు, సత్యవంతులలో పరిగణించే అర్హత పొందెనా? అల్లాహ్ తఆలా మనకు అప్పగించిన న్యాసము అనగా అల్లాహ్ తఆలా మన గర్భము నుండి పుట్టించిన న్యాసమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో చేర్చి అల్లాహ్ తఆలా ఆస్థానములో బహుకరించే విధముగా సంస్కరించినామా! మనము మన పిల్లలు ఉత్తమోత్తమ సమాజముగా కీర్తించబడే అర్హత పొందినామా? సమాధానము అవునని వచ్చినచో శుభాకాంక్షలు. లేనిచో ఇవన్ని పొందుటకు మీరు తమను తాము సంస్కరించుకోవలెను. అవసరమున్న చోట తమ భర్తలకు కూడ ధర్మము వైపు సూచించుటకు ప్రయత్నించవలెను. తమ గృహములను పవిత్ర వాతావరణములో మార్చగలరు. భార్యాభర్తల ప్రవర్తన తమ గృహములలో పుణ్య, పవిత్ర వాతావరణము కల్పించవలెను. ఈ రకంగా ప్రతి అహ్మదీ గృహము ఒక పుణ్య, పవిత్ర సమాజమును సృష్టించవలెను. తద్వారా పుట్టే బాలుడు పెరిగిన తరువాత పుణ్యులలో చేరవలెను. కనుక తమ స్థాయి, స్థానమును గుర్తించుము. ఒక అహ్మదీ స్త్రీ సమాజములో యున్న సాధారణ స్త్రీ వలె కాదు. స్వర్గము మీ పాదముల క్రింద యున్నదని అల్లాహ్ ప్రవక్త శుభవార్తనిచ్చిన తల్లులు మీరు. తన సంతానము ఇహపరలోక స్వర్గములకు వారసులు కాకూడదని ఎవరు కోరకోరు. కనుక ఒక నూతన సంకల్పముతో, దుఆ చేయుచు తమ పిల్లల సంస్కరణ వైపు దృష్టి సారించుము. అల్లాహ్ పవిత్ర ప్రవక్త, పవిత్ర మసీహ్ దుఆలు మీకు తోడుగా యున్నందుకు మీరు అదృష్టవంతులు. ఓ అల్లాహ్ నీవు మాకు సహకరించుము. మా సంతానమును కూడ ఇస్లాంపై కొనసాగించుము. మీరందరు తమ సంతానమును సరియైన రీతిలో సంస్కరించుచు వారి హక్కులు చెల్లించువారగుదురు గాక!"

(జల్స సాలానా ఇంగ్లాండ్ 2003 సందర్భమున స్త్రీలతో ఉపన్యాసము)
(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 25)

ముగింపులో అహ్మదీ తల్లులకు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ.రజియల్లాహు అన్‌హు గారందించిన ఉద్వేగభరిత ఒక సందేశమును నేను వినిపించెదను. వారిట్లనిరి.

"ఓ అహ్మదీ తల్లులారా! మీపై ఒక గొప్ప బాధ్యత మోపబడెను. నేటి బాలలు రేపటి యువకులైన జాతి చిన్నారులు మీ ఒడులలో పెరుగుచున్నారు. నేటి కుమారులు రేపటి తండ్రులు. నేటి విధేయులు రేపటి ఆధికారులు. నేటి పౌరులు రేపటి పాలకులు. అతి త్వరలో వారి చేతిలో జమాఅత్ పగ్గాలు అందించబడును. కావున తమ సున్నితమైన బాధ్యతను గుర్తించుము. మార్గదర్శక ఆకాశములో నక్షత్రములై ప్రకాశించే విధముగా మీరు తమ పిల్లల జీవితమును చక్కదిద్దుము. బహుశా మీరు కూడ తమ విలువను గుర్తించలేరు. కాని మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ విలువను గుర్తించెను. మిమ్ములను తమకిష్టమైన వారిగా పేర్కొనెను. కావున ఈ గొప్ప వరమును గౌరవించుము. మీరు దేవుని ప్రియునికి ప్రియమైనవారు. అల్లాహ్ మీ భుజస్కంధాలపై వేసిన బాధ్యతను గుర్తించుము. ఈ బాధ్యత చాలా గొప్పది. కాని ఈ మార్గములో అడుగడుగున అల్లాహ్ తఆలా శుభము, కరుణ మీకందునని గుర్తుంచుకొనుము. అతని ప్రవక్త, అతని మసీహ్ పవిత్ర దుఆలు మీ వెంట పయనించును. ఓ మా సృష్టికర్త, మా అల్లాహ్! ఓ మా ఆకాశ యజమాని! బలహీనమైన మా పడవల శక్తివంతమైన అల్లాహ్! తాను తన సంతానమును ఒక పవిత్ర న్యాసముగా భావించుచు దాని విద్యాబోధనను నీ ప్రసన్నత, ఇస్లాం అహ్మదియ్యత్ ప్రగతికి ఉపయోగపడే విధముగా స్ఫూర్తి కలిగించుటకు అనుగ్రహించుము. తమ సత్యవంతులైన తల్లుల ఆదర్శములను ఒక సత్యవంతుని, తెలివితేటలు గల వ్యక్తి వలె స్వీకరించుటకు అనుగ్రహించుము." (అచ్ఛీ మాయెం పుట 20)

మనము మా సంతానము సదా అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించే విధముగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మన కర్మలు, సంస్కరణ వలన మా ఒడులలో పెరుగుచున్న ప్రతి బాలుడు అహ్మదియ్యత్‌లో ప్రకాశవంతమైన నక్షత్రమై మనకు ఆత్మ శాంతి, జమాఅత్‌నకు ఆత్మశాంతి కలుగుటకు కారకుడగుగాక! జమాఅత్ సంస్కరణ లేమి వలన వర్తమాన ఖలీఫాకు కలిగే ఇబ్బందిని మన సత్కర్మలు దూరము చేయుగాక! మనలోని ప్రతి ఒక్కరు వర్తమాన ఖలీఫాకు ప్రత్యక్ష సహాకారిగా అగును గాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్.

★★★

**బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు ముఖ్యగమనిక:-**

సయ్యిద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో బదర్ తెలుగు వార పత్రిక వార్షిక చందాను పెంచడం జరుగుతుంది. నూతన మార్పుల తరువాత ఈ పత్రిక వార్షిక చందా 500 రూ॥ గా నిర్ణయించడమైనది. ఈ నిర్ణయిత చందా ఏప్రిల్ 2018 నుండి అమలులోకి వచ్చును. పేపర్. ప్రచురణ, తంతి తపాల మొ॥ వాటి ఖర్చులు పెరిగినందున తప్పని పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకోబడింది. కావున బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు చేయు విన్నపం ఏమనగా ఈ సంవత్సరం నుండి నూతనంగా నిర్ణయించబడిన చందాను చెల్లించుటకు ప్రయత్నించగలరు. అదే విధముగా బదర్ వార పత్రిక సంచాలకులకు, ప్రతి నిధులకు తెలియజేయు నదేమనగా ఈ నూతన ఆర్థిక సంవత్సరము నుండి పాఠకుల వార్షిక చందాను 500 రూ॥లుగా పరిగణలోకి తీసుకుంటు వారి నుండి సేకరించగలరని విన్నపం.

ఇట్లు
**మేనేజర్ బదర్ వార పత్రిక ఖాదియాన్.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz